



పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన గెలాక్సీ

నవ తెలంగాణ మహబూబ్ నగర్

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించి మా గెలాక్సీ హై స్కూల్ విద్యార్థులు సత్తా చాటారని కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ భాను ప్రకాష్ తెలిపారు. శుక్రవారం నవ తెలంగాణతో మాట్లాడుతూ మా పాఠశాలకు చెందిన సాయి హర్షిని, విరాజ్, అశోక్ కౌశిక్ 10/10 పాయింట్లు సాధించారని తెలిపారు. మా పాఠశాలలో 100శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. భవిష్యత్తులో ఇలాంటి పోటీ పరీక్షల్లోనైనా మా పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి ఉన్నత స్థానాలకు వెళ్తున్నారని తెలిపారు. ఇదే వరవడిని కొనసాగిస్తామని వారు అన్నారు.

ముగిసిన వేసవి యోగా శిబిరం



నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని న్యూటన్ కాలనీలో ఉన్న పార్కు యందు ఎస్ఎస్‌వై యోగా గురువు ప్రేమలత నిర్వహించిన చిన్నపిల్లలకు యోగా క్లాసులు 15 రోజుల కోర్సు బుధవారంతో ముగిసింది .ఈ యొక్క కార్యక్రమానికి పద్మ, పుష్పలత, సుగుణ టీచర్ల సహకారంతో 15 రోజుల ప్రోగ్రాంను విజయవంతంగా ముగించామని ఆమె తెలిపారు. ఈ నెల 24 నుండీ 15 రోజుల చిల్డ్రన్స్ యోగా తరగతులు మళ్లీ ఉంటాయని 7 నుండి 14 సంవత్సరాల విద్యార్థుల మానసిక వికాసమునకు ఎంతగానో తోడ్పడుతుంది, కావున తప్పక సద్వినియోగ పరుచుకోగలరని కోరారు.

సర్వ శిక్ష అభియాన్‌కు 'నిధుల కోత'

- నిధులు ఆలస్యం చేస్తూ వెనక్కి మళ్లిస్తున్న కేంద్రం
- రాష్ట్ర ప్రభుత్వంపై నెట్టమ్ మోపుతున్న కేంద్రం
- జీతాలు పెంచకుండా ఇబ్బందులు పెడుతున్న కేంద్రం
- రాష్ట్రవ్యాప్తంగా 428 మంది ఉద్యోగస్తుల ఆవేదన



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 42950 పాఠశాలలున్నాయి. మూడు లక్షల 50 వేల మంది విద్యార్థులు చదువు కుంటున్నారు. నాగర్ కర్నూల్ లో 825 ,మహబూబ్‌నగర్ 975,నారాయణపేటల 325, వనపర్తి 450, గద్వాల 375 పాఠశాలలు ఉన్నాయి. నాగర్ కర్నూల్ జిల్లాలో గత ఏడాది మన ఊరు మనబడి కింద 290 పాఠశాలలను గుర్తించారు. నిధులన్నీ సర్వ శిక్ష అభియాన్ కింద మంజూరయ్యాయి.ఇప్పటికే 24 పాఠశాలలు పూర్తికాగా మిగతావి వివిధ దశలలో నిర్మాణాలు జరుగుతున్నాయి. సర్వ శిక్ష అభియాన్ కింద 1920- 21 విద్యా సంవత్సరానికి 94 75 24 00 రూపాయలను విడుదల చేశారు. 2021 22 విద్యా సంవత్సరంలో 15 కోట్ల 68,23647 రూపాయలను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. 22 23 విద్యా సంవత్సరంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి 12 కోట్ల 68 లక్షల 79,566 రూపాయలను విడుదల చేశారు. ఇందులో 12 కోట్ల 41,66,430 రూపాయలను వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు పెట్టారు. 27 లక్షల 1336 రూపాయలు మిగులు ఉంది. రాష్ట్ర ప్రభుత్వ లెక్క ప్రకారం 97.86శాతం నిధులను ఖర్చు పెట్టారు. ముఖ్యంగా సీఆర్‌సి హాస్టల్ కేజీబీవీ ఎంఆర్సీ ఎస్ఎంసి యూఆర్ఎస్ డీపీఓ వంటి పనులకు మీరు నిధులను ఖర్చు చేసినట్లు తెలుస్తోంది.

కేంద్ర రాష్ట్రాల మధ్య ఊగిసలాట

రాష్ట్ర ప్రభుత్వ విద్యా విధానం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఊగిసలాడుతోంది. ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలు చదివే ప్రభుత్వ పాఠశాలలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులను కేటాయింపులో వివక్ష చూపుతుంది. రాష్ట్ర ప్రభుత్వం 40శాతం కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు కేటాయించి అభివృద్ధి చేయాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులలో ప్రతి ఏటా 60 శాతం వివిధ కారణాల చేత వెనక్కి తీసుకుంటుంది. 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించి ఖర్చు చేయడం లేదనే నేపం చూపిస్తుంది. గత ఏడాది కోటి రూపాయలకు పైగా నిధులు వెనక్కి మళ్ళినట్లు తెలుస్తోంది.

విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి డ్రాప్ అవుట్ ను తగ్గించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సర్వ శిక్ష అభియాన్ అనే పథకాన్ని తీసుకొచ్చారు. ఈ పథకం ద్వారా అక్షరాస్యత పెంచడమే గాక బడుగు బలహీన వర్గాలకు నాణ్యమైన విద్య అందించడానికి లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ పథకం ద్వారా కేంద్రం 60 శాతం రాష్ట్రం 40శాతం నిధులు ఖర్చు చేయాల్సి ఉంది. సమయంలో రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయడం లేదన్న కారణంతో కేంద్ర ప్రభుత్వ నిధులలో కోతలు పెడుతుంది. మొత్తం నిధులలో వివిధ కారణాల చేత విద్యా కమిటీ ఖాతాల నుండి కేంద్రం వెనక్కి తీసుకోవడం వల్ల విద్యారంగా సమస్యలు మౌలిక వసతులు రూపకల్పన సాధ్యం కావడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ నిధులను సక్రమంగా విడుదల చేసి విద్యారంగాన్ని వేగవంతంగా అభివృద్ధి చేయాలని పలు విద్యార్థి సంఘాలు ఉపాధ్యాయులు కోరుతున్నారు.

సిబ్బందిపై వివక్ష : మన రాష్ట్రంలో 425 మంది ఉద్యోగులు సర్వ శిక్ష అభియాన్ లో పనిచేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక సర్వ శిక్ష అభియాన్‌ను విద్యాశాఖలో విలీనం చేసింది. అప్పటి నుండి వీళ్ళ కష్టాలు మొదలయ్యాయి. శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగులను గుర్తించాలన్న నిబం ధనలు తుంగలో తొక్కుతున్నారు. సర్వ శిక్ష అభియాన్ లో పనిచేస్తూ అనేక సేవలందిస్తున్న ఉద్యోగుల విషయంలో ఎందుకు వివక్ష చూపిస్తున్నారని పలు విద్యార్థి ఉపాధ్యాయ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. 18 సంవత్సరాలుగా ప్రభుత్వం లో పనిచేస్తున్న వారిని ఇప్పటికీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకపోవడం దారుణం.

ఎస్ఎస్సి లో పనిచేస్తున్న వారిని ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించండి



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 425 మంది సర్వ శిక్ష అభియాన్‌లో పని చేస్తున్నారు. జిల్లాల పునర్వి భజన తర్వాత సర్వ శిక్ష అభి యాన్ ను విద్యారంగంలో కలిపారు. విద్యారంగంలోనైనా మా బతుకులు మారుతాయో ఏమోనని ఆశించాం. అనేక మంది చనిపోయారు. మరికొంతమంది వయోభారంతో ఉన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎస్ఎస్సి ఏ లో పనిచేస్తున్న సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వేతనాలు పెంచాలని కోరుతున్నాం.

ఎండి పాషా ఉద్యోగి

సర్వ శిక్ష అభియాన్ ద్వారా కార్యక్రమాలు చేపడుతున్నాం



సర్వ శిక్ష అభియాన్ ద్వారా కేంద్రం ఇచ్చే 60శాతం రాష్ట్రప్రభుత్వం ఇచ్చే 40శాతం నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. ఏఆర్ఎస్‌యుఆర్‌బి ఆరు నుంచి ఎనిమిదో తరగతి వరకు విద్యార్థులకు విద్యనుం దిస్తున్నాం. తల్లిదండ్రులు వలస పోయిన పిల్లలకు రెండు నెలలపాటు ఆవాసాలు ఏర్పాటు చేస్తున్నాం. యూనిఫాలు అందజేశాం. ఈ ఏడాది పుస్తకాల కొరత లేకుండా ఇప్పటికే ప్రణాళికలు తయారు చేశాం. లైబ్రరీ పరిశోధన ల్యాబ్ ,ఆటలు స్టేషనరీ ఆగస్టు 15, 26 జనవరి వంటి కార్యక్రమాలల్లో పాల్గొనేటట్టు చేస్తున్నాం. పాటు చిన్న చిన్న మరమ్మతులు టాయిలెట్స్ వంటివి ఎస్ఎస్ ఏ ద్వారానే నిర్మిస్తాం.. ఈ సంవత్సరం కంటే వచ్చేసారి 10 లో ఉత్తీర్ణత పెరిగే విధంగా కృషి చేస్తాం.

డాక్టర్ గోవిందరాజులు,
డీఈఓ ,నాగర్ కర్నూల్

మీ వస్తువులకు మీరే బాధ్యయులు : ఎస్పీ

నవతెలంగాణ - మహబూబ్ నగర్

పౌరుల నుండి తప్పిపోయిన దొంగతనాలకు గురైన స్మార్ట్ సెల్ ఫోన్లు తిరిగి స్వాధీనం చేసుకున్న వాటిని బాధితులకు అందించే జారీ మేలను జిల్లా పోలీస్ శాఖ నిర్వహించింది. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ బిజెపి డిఐజి ఉత్తర్వుల మేరకు పౌరులు పోగొట్టుకున్న దొంగతనాలకు గురైన సెల్ఫోన్లను సి ఈఐ ఆర్ పోటల్ ద్వారా హెరాలీ శాఖ ప్రత్యేక కృషిచేసి స్వాధీనం చేసుకున్నదని తెలిపారు. ఈ పోర్టల్ లో నమోదైన కేసులను పరిగణంలోకి తీసుకొని 15 రోజులలో 40 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నామన్నారు. నేడు ఆధునిక యుగంలో సెల్ఫోన్లు ఎక్కువగా ఆన్లైన్ లో విద్య నేర్చుకునేందుకు ఉపయోగిస్తున్నారన్నారు. మార్చి 15వ తేదీన ఈ పోర్టల్ అ అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్లు వచ్చినప్పుడు తక్షణమే పోలీస్ వారికి ఫిర్యాదులు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీలు సీఐలు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

ఆడకూతరు పెండ్లికి ఆర్థిక సాయం

రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని చోక్కంపేట్ గ్రామానికి చెందిన బ్యాగరి బుచ్చిబాబు కూతురు శివణిల వివాహానికి10,000/- రూపాయలు మండలంలోని కుత్నేపల్లి గ్రామపంచాయతీకి చెందిన దేవావత్ బాలు నాయక్ కూతురు సావిత్రి, మండలంలోని ఈద్గాన్ పల్లి గ్రామపంచాయతీకి చెందిన జవాజి మల్లయ్య కూతురు గాయత్రికి ఇచ్చారు. మల్లెపల్లి గ్రామపంచాయతీకి చెందిన రాసమల్ల కృష్ణయ్య కూతురు కావేరి వివాహానికి 10,000/- అందజేశారు. బీబీనగర్ గ్రామపంచాయతీ లోని లోక్య నాయక్ తాండకు చెందిన తక్లావత్ భాస్కర్ నాయక్ కూతురు స్వప్న వివాహానికి10,000 రూపాయలు అనగా ఒక్కొక్కరికి పదివేల చొప్పున మొత్తం50,000 వేల రూపాయలు టీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి యువసేన సభ్యుల ద్వారా ఆయా కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంచాల కృష్ణయ్య, కుత్నేపల్లి సర్పంచ్ సేవ్య నాయక్, ఈద్గాన్ పల్లి సర్పంచ్ అలివేల ఉప సర్పంచ్ కాశన్న, గ్రామ కో ఆప్షన్ అజిమోద్దీన్, మంచాల మల్లేష్, శాంతయ్య, మంచాల రాజు, ప్రేమ్ కుమార్, నర్సింహులు, మల్లేష్, నర్సింహులు, రామస్వామి, కుమార్, లింగం, పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని కుచ్చర్కల్ గ్రామనికి చెందిన కరే బాలమ్మ(52) గుండెపోటుతో మరణించారు. ఈ విషయాన్ని యువసేన సభ్యులు యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డికి తెలిపిన వెంటనే వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించి అంత్యక్రియల ఖర్చులకు బాధిత కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సాయాన్ని యువసేన సభ్యులు ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో అభిమన్యు యువసేన గౌరవ అధ్యక్షులు గంగాపూరి వెంకటయ్య గౌడ్, నర్సింలు, కర్ణాకర్ గౌడ్, బ్యాగరీ వెంకటయ్య, కుమ్మరి మల్లేష్, మంగలి నరసింహులు, కారు చిన్నయ్య, రాజేష్ గౌడ్, లవ కుమార్, రవికుమార్, రాఘవేందర్, రజినీకాంత్, యాదయ్య, అందిప్, నరేందర్, సంగీత్ నాయకులు, యువసేన నాయకులు, పాల్గొన్నారు.

ఘనంగా కాటమయ్య బోనాలు

మిడ్జిల్ : గౌడ్ సంఘం మాజీ సర్పంచ్ వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని వాడియాల గ్రామంలో కాటమయ్య బోనాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ సుకుమార్ గౌడ్ సంఘం నాయకులు చంద్రయ్య గౌడ్, తిరుపతయ్య గౌడ్ శ్రీనివాసులు గౌడ్, చిన్న నరసయ్య, మహిళలు శారదమ్మ , చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న క్రికెట్ పోటీలు

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలు, యువసేన, గడ్డమీది శ్రీనివాస్ యువసేన వారి ఆధ్వర్యంలో నిర్వహించారు.పోటీలకు సంబంధించి మొదటి బహుమతిని 50,000, ,చిట్టెం యువసేన, రవికుమార్ యాదవ్ ,రెండో బహుమతి 25,000 శ్రీనివాస్ యువసేన శ్రీనివాసులు ఇస్తున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కార్యక్రమంలో సిరిగిరి శ్రీనివాసులు, వివిధ యువసేన నాయకులు క్రికెట్ క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

బీజేపీ పాలనలో మహిళలకు రక్షణ కరువు

వీపనగండ్ల : బిజెపి పాలనలో మహిళలకు రక్షణ కరువైందని భారత జాతీయ మహిళ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షురాలు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాలు ఇందిరా అన్నారు. మండల పరిధిలోని కొర్లకుంట గ్రామాల్లో సిపిఐ ఇంటింటి పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిజెపి పాలనలో మహిళల కు రక్షణ కరువైందన్నారు. దాడులు, అత్యాచారాలు రోజురోజుకు ఎక్కువవుతున్నాయన్నారు అరికట్టడంలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాల నరసింహ రాష్ట్ర సమితి సభ్యులు ఫయాజ్ నాయకులు గోపాల్ శివుడు నరసింహ ప్రేమ్ కుమార్ శ్రీనివాసులు పాల్గొన్నారు

కోర్టులో పారిశుధ్య సమస్యలను పరిష్కరించండి

వనపర్తి : జిల్లా కోర్టు సముదాయంలో నెలకొన్న తాగునీరు, పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలని జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు సి మోహన్ కుమార్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డిని కోరారు. ఇటీవల స్థానిక కోర్టు సముదాయంలో నెలకొన్న సమస్యలపై కలెక్టర్ ను కలిసి విన్నవించారు. ఈ మేరకు కలెక్టర్ ఆదేశాలతో మున్సిపల్ కమిషనర్ విక్రం సింహారెడ్డి, టి సూర్యనారాయణతో కలిసి కోర్టు సముదాయాన్ని శుక్రవారం సందర్శించారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

వీపనగండ్ల : ఉమ్మడి మండలంలోని దగడపల్లి గ్రామంలో కొప్పునూరు సింగిల్ విండో సొసైటీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని మండల రైతు బంధు అధ్యక్షులు, మద్దిలేటి, కొప్పునూరు సింగిల్విండో చైర్మన్, బగ్గారి, నరసింహారెడ్డి, జడ్పిటిసి కేశిరెడ్డి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి ప్రారంభం చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ మౌలాలి ఉప సర్పంచ్ గంగాధర్ డైరెక్టర్స్ డేగ శేఖర్ భగవంతు చీన్య నాయక్ మద్దిలేటి సొసైటీ కార్యదర్శి నాగరాజు ఏఈఓ సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



జడ్చర్ల : గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని ఈర్లపల్లి గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయి ప్రాంతాలలో చాలామంది ప్రజలకు కంటి చూపు కంటి సమస్యలపై అవగాహన తక్కువగా ఉంటుందని ఒకవేళ ఆసుపత్రికి వెళ్లాలన్న వెళ్లలేని పరిస్థితులు ఉంటాయన్నారు.గామంలో కళాకారులు కంటి వెలుగుకు సంబంధించిన కళాకారుడు, ప్రకాష్ కళబృందం ఒక మాట పాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నర్సిములు, పార్టీ అధ్యక్షులు రఘుపతిరెడ్డి,రాజేందర్ రెడ్డి, పర్వతాలు, రమేష్ పాల్గొన్నారు.

ప్రజల సుఖ సంతోషాలతో ఉండాలి

జడ్చర్ల : ప్రజలు సుఖ సంతోషాలతో కలిసిమెలిసి ఉండాలని మాజీమంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం కావేరమ్మపేటలోని బొడ్రాయి పండుగ ముగింపు సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల కొరకు రైతుల కొరకు ఆడపడుచుల కొరకు వృద్ధుల కోసం వికలాంగుల కోసం అన్ని రకాల ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ప్రజలు సంతోషంగా ఉన్న రోజే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందన్నారు. ప్రస్తుతం తెలంగాణలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని తెలిపారు.

15న మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల సాధారణ సర్వసభ్య సమావేశం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం ఎంపీపీ కమల అధ్యక్షతన ఉదయం 10:30 గంటలకు నిర్వహించనున్నట్లు మండల అభివృద్ధి అధికారి కృష్ణారావు ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. ఈ సమావేశానికి మండల శాఖ అధికారులు సర్పంచులు, ఎంపీటీసీలు హాజరు కావాలని ఆయన కోరారు.

15న కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన నిరుపేదల యువతలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పంపిణీ చేయనున్నట్లు మండల తహసీల్దార్ శ్రీనివాసులు ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. ఇప్పటికే అన్ని గ్రామాల లబ్ధిదారులకు సమాచారం అందజేసినట్లు పేర్కొన్నారు.

అంత్యక్రియలకు అభిమన్యు రెడ్డి ఆర్థిక సహాయం..



నవతెలంగాణ- బాలానగర్

రాజాపూర్ మండలంలోని దొండ్లపల్లి గ్రామంలో కత్తెర ప్రభాకర్ (41) సోమవారం అనారోగ్యంతో మర ణించారు. కత్తెర ప్రభాకర్ మృతికి టీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు. అనంతరం అంత్యక్రియల ఖర్చుల కోసం మృత్యుడి కుటుంబ సభ్యులకు రూ. 5000/-రూపాయల ఆర్థిక సహాయన్ని యువసేన నాయకుల ద్వారా అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదేవి రంజిత్ గౌడ్, వార్డు మెంబెర్ చెన్నయ్య, శశిధర్, రామాంజనేయులు, వంశీకృష్ణ గౌడ్, రామకృష్ణ, బాలస్వామి, కృష్ణయ్య, బాలస్వామి, యాదయ్య, రామచంద్రయ్య యాదయ్య, యాదయ్య టీఆర్ఎస్ నాయకులు,యువసేన నాయకులు, పాల్గొన్నారు.

15న వరికొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ - బాలానగర్

రైతులు రబి సీజన్లో రైతులుపండించిన వరి కొనుగోలు కేంద్రాన్ని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సోమవారం పెద్దయపల్లి శివారులో గల రైతు వేదిక భవన ఆవరణలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారని ఉమ్మడి బాలానగర్ మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ రజిని తెలిపారు. రైతులు తమ తమ పండించిన వరి ధాన్యాన్ని రైతు వేదిక భవనంవద్దకు రావాలని కోరారు.

అఖిలభారత మహాసభ
సోషల్ మీడియాకు రాజేందర్ యాదవ్ ఎంపిక



నవతెలంగాణ- బాలానగర్.

బాలానగర్ మండలానికి చెందిన అమ్మపల్లి గ్రామానికి చెందిన పుట్టల రాజేందర్ యాదవ్ శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట్ నరసయ్య యాదవ్ ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అఖిల భారత యాదవ మహా సభ జడ్చర్ల నియోజకవర్గం సోషల్ మీడియా ఇంచార్జిగా బాలానగర్ మండలం అమ్మపల్లి పుట్టల రాజేందర్ యాదవ్‌ను రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట నర్సయ్య యాదవ్ , రాజాపూర్ మండలం జడ్చర్ల నియోజకవర్గం అధ్యక్షులు,శ్రీశైలంయాదవ్, జిల్లా వైస్ చైర్మన్ రాములుయాదవ్,బాలానగర్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులు నర్సింలు యాదవ్ ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్ అధ్యర్యంలో నియమించారని ప్రకటించారు.

బిజెపి ఎంపీ బ్రిజేష్ భూషణ్ ను అరెస్టు చేయాలి : సీపీఐ(ఎం)



వనపర్తి : భారత అథ్లెటిక్స్, రెజ్లర్లపై లైంగిక దాడులకు పాల్పడిన బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ ను కేంద్ర ప్రభుత్వం వెంటనే అరెస్టు చేయాలని సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ డిమాండ్ చేశారు. తమకు న్యాయం కావాలని చేపట్టిన భారత రెజ్లర్ల పోరాటానికి సిపిఐ(ఎం) వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అథ్లెటిక్స్ కు మద్దతు తెలుపుతూ శుక్రవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి జబ్బార్ మాట్లాడుతూ భారత రెజ్లర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు , బిజెపి ఎంపీ బ్రిజేష్ భూషణ్ క్రీడాకారుల పట్ల అమానుషంగా వ్యవహరించడంతోపాటు లైంగిక వేధింపులకు పాల్పడడం దుర్మార్గమైన చర్య అని ఆయన ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉంటూ క్రీడాకారులకు అండగా నిలవాల్సిన బ్రిజేష్ భూషణ్ మహిళా రెజ్లర్ల పట్ల వివక్ష చూపడంతో పాటు లైంగిక దాడులకు పాల్పడుతుంటే బిజెపి ప్రభుత్వం ఆయనపై చర్యలు తీసుకోకుండా కాలయాన చేయడం ఏమిటని ప్రశ్నించారు. అథ్లెటిక్స్ భారతదేశం తరపున బాధ్యత వహించి క్రీడలలో రాణిస్తూ దేశానికి పేరు ప్రఖ్యాతలు తెస్తున్నారని గుర్తు చేశారు. అలాంటి క్రీడాకారులను ప్రభుత్వమే వారికి అండగా నిలవకపోవడం విడ్డూరంగా ఉందని ఘాటుగా విమర్శించారు. భారత్ ను క్రీడలలో అగ్రస్థానంలో నిలిపిన మహిళా రెజ్లర్లు, తమ పట్ల అమానుషంగా వ్యవహరించి, అవమానకరంగా దూషించిన బిజెపి ఎంపీ బ్రిజేష్ భూషణ్ ను అరెస్టు చేయాలని పలుదపాలుగా కేంద్రానికి విజ్ఞప్తి చేశారన్నారు. అయిన ప్పటికీ కేంద్ర ప్రభుత్వం పట్టించు కోకపోవడంతో న్యాయం కోసం రోడ్డు ఎక్కాల్సిన దుస్థితిని ఈ ప్రభుత్వం కల్పించడం చూస్తుంటే క్రీడాకారుల పట్ల ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధ ఏపాటిదో తెలుస్తోందని విమర్శించారు. బాధ్యులపై చర్యలు తీసుకోకుండా క్రీడాకారులను బెదిరింపులకు పాల్పడుతూ వారి పోరాటాన్ని విరమించాలని పోలీసుల చేత అమానుష చర్యలకు పాల్పడుతోందని తెలిపారు. ఇలాంటి నీతిమాలిన బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని మహిళా రెజ్లర్లు చేపట్టిన పోరాటానికి దేశవ్యాప్తంగా వివిధ రంగాల నుంచి మద్దతు లభిస్తోందన్నారు. మహిళా రెజ్లర్లకు ఇతర క్రీడా రంగ సంస్థలన్నీ వారి న్యాయమైన పోరాటానికి సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నాయన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తమ ఎంపీ ని కాపాడుకోవాలని చేసే ప్రయత్నాలు భారతదేశ వానికి మచ్చ తెస్తుందన్నారు. , క్రీడాకారుల పట్ల అమానవయంగా వ్యవహరించిన బ్రిజేష్ భూషణ్ ను వెంటనే ఎంపీ పదవి నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీపీఐ(ఎం)తరపున భారత రెజ్లర్లకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల్‌రెడ్డి , పట్టణ కార్యదర్శి డి కురుమయ్య, పార్టీ పట్టణ కమిటీ సభ్యులు జి మదన్, సాయి లీల తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏల ధర్నా




నవ తెలంగాణ- వనపర్తి

వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని వనపర్తి తహసీల్దార్ కార్యాలయం ఎదుట గ్రామ రెవెన్యూ సహాయకులు శుక్రవారం ధర్నా చేపట్టారు. గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వనపర్తి తాసిల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నాను ఉద్దేశించి తెలంగాణ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా కార్యదర్శి సురేష్, వీఆర్ఏల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు, సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగించారు. వీఆర్ ఏలకు 2020 సెప్టెంబర్ 9న ముఖ్యమంత్రి కెచ్చిన హామీ అమలు చేయాలన్నారు. పేస్కేలు తరహా వేతనాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో మండలంలోని అందరు వీఆర్ఏలు పాల్గొన్నారు. వీఆర్ఏల సంఘం జిల్లా కార్యదర్శి సురేష్, వనపర్తి మండల కార్యదర్శి రమేషు జిల్లా నాయకులు మాసన్న మండల నాయకులు అంజి, కాశి, లక్ష్మి, రాధా ,నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ :ఆత్మకూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం పక్కన గల ఐకెపి కార్యాలయం ముందర నిర్వహిస్తున్న వీఓవోలసమ్మె శుక్రవారం 26వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు గారికి మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రవల్లి దయాకర్ రావుకు వారి యొక్క సమస్యలతో పోస్ట్ కార్డులను రాసి పోస్ట్ పంపించారు. కార్యక్రమంలో వీఐవోల మండల అధ్యక్షులు రవి ,ప్రధాన కార్యదర్శి రాజేశ్వరి, కోశాధికారి పల్లవి, ధనుంజయ గౌడ్ ,శ్రీలత ,రమేష్, మాధవి, అనురాధ, పాల్గొన్నారు.

వీపనగండ్ల: వీవోఏ ల సమస్యలు పరిష్కరించాలని వివో ఎ ,ల సంఘం మండల అధ్యక్షులు బాలి ఈశ్వరయ్య అన్నారు మండల కేంద్రంలోని మండల మహిళా సమైక్య కార్యాలయం ముందు వీఓఏ ల సమ్మె 26 వ రోజుకు చేరింది ఈ సందర్భంగా మండల వీఓఏల సంఘం అధ్యక్షులు బాలి ఈశ్వరయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డ్స్ గుర్తింపు కార్డు కనీస వేతనం 26,000 చెల్లించాలని డిమాండ్ చేశారు సంఘం గ్రేడింగ్లతో లేకుండా ప్రతినెల వేతనాలు వివో ఎల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు వీవోఏ లతో ఆన్లైన్ పనులు చేయించకూడదని, వీవోఏ ల పై మహిళా సంఘాల ఒత్తిడి నివారించాలన్నారు. మెసేజ్ లు ఆన్లైన్ మీటింగ్ లో రద్దు చేయాలని అర్హులైన వారికి వివో ఏ లను, సీసీలుగా కల్పించాలని డిమాండ్ చేశారు సమస్యలను పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగిస్తామని వివిధ రూపాలలో ఉధృతం చేస్తామని హెచ్చరించారు కార్యక్రమంలో వీఓఏ ల సంఘం మండల ప్రధాన కార్యదర్శి నాగయ్య, కోశాధికారి బేగం వీఓఏలు రామస్వామి, కొమ్ము రవి సత్యం, నాగలక్ష్మి నాగమణి యశోద పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కోసమే మా ఆందోళన : డీకే అరుణ

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ప్రభుత్వం నిర్వహించిన పరీక్షలు రాసి నాలుగు సంవత్సరాల క్రితం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు విధులలో చేరి నేటికీ ఉద్యోగ భద్రత లేకని ఈ ఆందోళన చేస్తున్నామని తెలంగాణ పంచాయతీ కార్యదర్శిల ఫెడరేషన్ నాయకులు తెలిపారు. ఈ దీక్షా శిబిరానికి మాజీ ఎమ్మెల్యే బీజేపీ జాతీయ నాయకురాలు డీకే అరుణ వచ్చి మద్దతు తెలుపుతూ ప్రసంగించారు. నీళ్ల నిధులు నియామకాల కోసం పోరాడి సాధించుకున్న తెలంగాణలో నిరుద్యోగులకు దిక్కు లేకుండా పోయిందని వారు ఆరోపించారు. రాజ్యాంగబద్ధంగా ఎంపికైన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మమ్ములను క్రమబద్ధీకరించాలంటూ 15 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ఆమె ప్రశ్నించారు. ప్రభుత్వం బెదిరించిన తీసేస్తామని హెడ్లైన్ పెట్టిన తెలంగాణ పోరాట స్ఫూర్తి వారికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రులు జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెలోకి వచ్చి దీక్షా శిబిరాలలో వారితో మాట్లాడి విరమింపజేయాలని ఆమె కోరారు. దేవరకద్ర మేజర్ గ్రామ ప్రశాంత్ పంచాయతీ సర్పంచ్ విజయమ్మ మద్దతు తెలిపింది. వరంగల్ జిల్లాలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆత్మహత్య చేసుకున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శి కి నివాళులు అర్పించారు పొలిటికల్ పై నిలబడి నిరసన తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వం దిగి రావాలని సమ్మె విరమణ చేయాలని వారు కోరారు. సమ్మెకు దూరంగా ఉండి ఉద్యోగం చేస్తూ చనిపోయిన ఆ పంచాయతీ సెక్రెటరీ కుటుంబాన్ని ఈ ప్రభుత్వం ఇప్పుడు ఎందుకు ఆదుకోవడం లేదని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శివప్రసాద్ పాండు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



సమ్మెలో పంచాయతీ కార్మికులు.. ప్రజలకు తప్పని చిప్పలు..

- గ్రామాలలో లోపించిన పారిశుధ్యం వ్యవస్థ..

నవతెలంగాణ- వెల్దండ

గత కొన్ని రోజులుగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మెలో పాల్గొనడంతో గ్రామాలలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా పారిశుధ్య సమస్య తీవ్రమై గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేపట్టడంతో గ్రామాలలో ప్రధానంగా పారిశుధ్య సమస్య ప్రజలను వేధిస్తుంది. ఉదాహరణకు వెల్లడం మండల పరిధిలోని కుందారం తండా గ్రామపంచాయతీ లాల్ తండాలో కోర్ర మల్లేష్ ఇంటి సమీపంలో డ్రైనేజీలన్నీ పూర్తిగా నిండి తీవ్ర దుర్గంధం వెదజల్లుతుందని తండావాసులు ఆరోపిస్తున్నారు. గ్రామ సర్పంచ్ కు సమస్య చెప్పిన సర్పంచ్ పట్టించుకోవడంలేదని తండావాసులు మల్లేష్ ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే సమస్య పరిష్కారం అయ్యే దిశగా కృషి చేయాలని కోరారు.

తహసీల్దార్ కార్యాలయంలో నల్ల బ్యాడ్జీలతో ధర్నా

నవతెలంగాణ- ధరూర్



రాష్ట్ర వీఆర్ఏ జేఏసీ పిలుపు మేరకు జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం లో శుక్రవారం ధర్నా చేశారు. ఏడు నెలలు అయిన సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో నల్ల బ్యాడ్జీలతో ధర్నా నిర్వహిస్తున్న ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని తెలిపారు. కార్యక్రమంలో ధరూర్ మండల అధ్యక్షుడు గోపాల్ ఉప అధ్యక్షుడు ఆంజనేయులు కార్యదర్శి రగుపతి కోశాధికారి ఎం తిమ్మప్ప,ఉమ, సుజాత,లివివిధ గ్రామాల వీఆర్ఏలు లు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఉపాధి పనులు

నవతెలంగాణ వీపనగండ్ల



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి వేసవి కాలం కావడంతో పంట కాలువల మరమ్మతులు ఊపందుకున్నాయి ఎస్ఆర్ఈజీఎస్ పనులతో ఏళ్ల తరబడి మరమ్మత్తులకు నోచుకోని పంట కాలువలు బాగుపడుతున్నాయి. మండలంలో 14 గ్రామపంచాయతీలో పనులు కొనసాగుతున్నాయి గ్రామం నుంచి సుమారు 100 నుంచి 150 వరకు కూలీలు పనులకు వెళ్లడం జరుగుతుంది. మండల మొత్తంగా సుమారు 1800 నుంచి 2000 పైబడి పనులు చేపట్టడం జరుగుతు న్నాయి అని అధికారులు చెబుతున్నారు. కొంత వర్షాలు కురవడం పెళ్లిళ్ల సీజన్ కావడంతో కొంత తగ్గిన ఈనెల 15 తర్వాత రెట్టింపు అయ్యే అవకాశాలున్నాయి. రోజురోజుకు కూలీల సంఖ్య పెంచే దిశగా అధికారులు కృషి చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం భీమా జూరాల, కాలువల మరమ్మతులకు గత కొన్ని ఏండ్లుగా నిధులు కేటాయించకపోవడంతో అధ్వానంగా తయారయ్యాయి. కాలువల్లో పూడికతీత పేరుకుపోయి, చెత్తాచెదారం, కంప చెట్లు, పిచ్చి మొక్కలు, తీగ అల్లుకుపోయి ముందుకు నీళ్ల వెళ్లకుండా ఉన్నాయి ఉపాధి కూలీలు కొడవళ్ళు, గొడ్డళ్లు గడ్డపారలతో కాల్వలను శుభ్రం చేస్తున్నారు. మండలంలోని, వీపనగండ్ల, గోవర్ధనగిరి, గోపాల్ దీన్నే, కల్వరాళ్ల తల గ్రామాలలో నెలరోజుల నుంచి మరమ్మతు పనులు చేపట్టారు. అదేవిధంగా వల్లభాపురం బొల్లారం వాళ్ల కట్టలు, సంగినేనిపల్లిలో పూడికతీత పనులు కల పనులు చేపట్టడం జరుగుతుంది. ఉపాధిలో కాలువల రూప రేఖలు మారుతున్నాయి మండలంలో 5800 కుటుంబాలకు 9000 పైబడి జాబ్ కార్డులు ఉన్నాయి. ఇప్పటివరకు 80 వేల పని దినాలు జరిగేవి అని వర్షం, కావడంతో, 45 వేల పని దినాలు మాత్రమే జరిగాయి అని అది అధికారులు పేర్కొంటున్నారు. జూన్ 10 కల్లా లక్ష్యాన్ని అనుగుణంగా పనులు చేపడతామని ఉపాధి అధికారులు పేర్కొంటున్నారు లక్ష్యాన్ని చేరుకోవడానికి ఇంకా 30 రోజులు గడువు మాత్రమే ఉంది ఈ గడువులోగా ఎన్ని పని దినాలు పూర్తి అవుతాయో వేచి చూడాల్సి ఉంది. కూలీలు పనిచేసే 6 వారాలు అవుతున్న ఈ ఆర్థిక సంవత్సరంలో ఏ ఒక్కరికి కూడా కూలి డబ్బులు ఖాతాలో జమ కాలేదు అని కూలీలు పేర్కొంటున్నారు ఉపాధి కూలీలు రోజుకు ఆరు గంటలు పని చేస్తే 270 రూపాయలు మాత్రమే కూలి వేతనం పడుతుంది నాలుగైదు గంటలు మాత్రమే పనులు చేస్తే సుమారు నూట 70 మాత్రమే కూలి పడుతుందని ఆరున్నర గంటలకు నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పనులు చేస్తున్నామని కూలీలు పేర్కొంటున్నారు. ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కూలీలకు నీడ కోసం టెంట్లు తాగునీరు, మెడికల్ కిట్స్, సమ్మర్ అలవెన్స్ ల కల్పించడం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి పనిచేసిన కూలీలకు కూలి డబ్బులు తక్షణమే చెల్లించి ,వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.



వివాహ వేడుకలల్లో జూపల్లి కృష్ణారావు



నవతెలంగాణ - వీపనగండ్ల

మండల కేంద్రానికి చెందిన నల్ల పోతుల అలివేలమ్మ లక్ష్మయ్య దంపతుల ఆహ్వానం మేరకు వారి కుమారుడు సురేష్ బాబు లత శ్రీల వివాహానికి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు సర్పంచ్ నరసింహారెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదిం చి వివాహ వేడుకల్లో పాల్గొన్నారు కార్యక్రమంలో మాజీ మంత్రి జూపల్లి అనుచరులు రవీందర్ రెడ్డి, పి భరత్ కుమార్ రెడ్డి, గోపి జురు ,నారాయణ కొమ్ము, అయ్యన్న తదితరులు ఉన్నారు.

పది ఫలితాలలో ఎం.వి.రామన్ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలో ఎం.వి రామన్ పాఠశాల 10వ తరగతి విద్యార్థులు (సి బి ఎస్ సి) పరీక్షలు ప్రతిభ చాటారు. పాఠశాలలోని మొత్తం విద్యార్థులు 143, విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణులైనారు. అందులో పాఠశాల టాపర్ గా శశిధర్ 486/500 మార్కులు తెచ్చుకుని టాపర్‌గా నిలిచారు. నూటికి నూరు మార్కులు తెలుగు సబ్జెక్టులో ముగ్గురు విద్యార్థులు పొందినట్లు సమాచారం. విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులకు యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు.

అరబోసిన వరీ ధాన్యన్ని పరిశీలన



నవతెలంగాణ - తిమ్మజిపెట

మండలంలోని అవంచ,ఆర్‌సీ తండా గ్రామాల మధ్యలో రోడ్డుపై అరబోసిన వరీ ధాన్యన్ని ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి పరిశీలించి రైతులతో మాట్లాడరు పంట దిగుబడి, కొనుగోలు కేంద్రాల పనితీరు అడిగి తెలుసుకున్నారు. రైతులు మాట్లాడుతూ సొసైటీ అధికారులు సంచులు ఇవ్వడనికి చాలా సమయం తీసుకుంటున్నారని నింపిన ధాన్యం బస్తాలు లోడ్ చేయడానికి సమయం తీసుకుంటున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో వెంటనే ఎమ్మెల్యే డి.ఎస్.ఓడసోడి.ఎస్. సొసైటీ సీఈఓ నరేష్ తో మాట్లాడి వెంటనే రైతులందరికీ బస్తాలు అందజేయాలని నింపిన ధాన్యం బస్తాలను వెంటనే లోడ్ చేయాలని ఆదేశించారు. ఎవరైనా అధికారులు ఇబ్బంది పెడితే తనకు ఫోన్ చెయ్యాలి అని తన పర్సనల్ ఫోన్ నెంబర్ రైతులకు ఇచ్చారు. ఆయన వెంట ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వరి పంట నష్టం పై జిల్లా అధికారుల పరిశీలన



నవతెలంగాణ -మహమ్మదాబాద్

ఇటీవల కురిసిన వర్షానికి మండలంలో వరి పంట ఎంత నష్టం జరిగిందని విషయంపై శుక్రవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు విచారణ చేపట్టారు.400 ఎకరాల వరి పంట వడగండ్ల వానకు దెబ్బతిన్నట్లు మండల వ్యవసాయ అధికారులు రిపోర్టు చేయగా జిల్లాకు సంబంధించిన వ్యవసాయ అధికారులు నేరుగా పొలాల దగ్గరికి వెళ్లి రైతులు అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షాలకు వరి పంట జరిగిందని రైతులు వ్యవసాయ అధికారులకు తెలిపారు. మండలంలో బొమ్మి కుంట తండా, వెంకట్ రెడ్డి పల్లి, కంచంపల్లి, మహమ్మదాబాద్ గ్రామాలలో వరి పంట రైతుల వండగండ్ల వానకు పంట నష్టం వాటిల్లినట్లు జిల్లా అధికారులు గుర్తించారు. అనంతరం వెంక రెడ్డి పల్లి కొనుగోలు కేంద్రం వారి ధాన్యం కొనుగోలును పరిశీలించారు. రైతులకు నష్టం వాటిల్లకుండా ధాన్యం కొనుగోలు చేయాలని సిబ్బందికి తెలిపారు.విక్రయించిన ధాన్యంపై మిల్లర్లు 70 కేజీలకు 3 నుండి 4 కిలోలు తరుగుడు తీస్తున్నారు అని రైతులు అధికారులతో చెప్పగా.అలాంటి మిల్లర్లు పై చర్యలు తీసుకుంటాం అని రైతులకు నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఓ దశరథ్, డీఏవో వెంకటేష్, తాసిల్దార్ ఆంజనేయులు, ఏవో కృపాకర్ రెడ్డి, రైతుబంధు సమితి అధ్యక్షులు గిరిధర్ రెడ్డి,ఏపీఎం సునీత, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన ఎమ్మెల్యే

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

పట్టణానికి కూతవేటు దూరంలో పగిడిమారి రోడ్డు లో గల డంపింగ్ యార్డ్ ను స్థానిక ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి, కలెక్టర్ కోయ శ్రీహర్ష అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ శుక్రవారం పరిశీలించారు. జిల్లా కేంద్రంలో గల గృహాలలో, కమర్షియల్ దుకాణాలలో సేకరించిన చెత్తాను డంపింగ్ యార్డ్ కు తరలించిన అనంతరం స్ట్రాటోస్ ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ద్వారా ఫీయుల్ తయారు చేసే విధానాన్ని పరిశీలించారు. రోజుకు జిల్లా కేంద్రం నుంచి ఎన్ని టన్నుల చెత్తను సేకరిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. రోజు 22 టన్నుల చిత్తాను సేకరించి తడి, పొడి చెత్త తో పాటు ప్లాస్టిక్ ,ఐరన్, రిసకల్ బిన్ ప్లాస్టిక్ మరియు కొబ్బరి బొండాలను వేరుచేసి అందులోంచి డెడ్ ప్లాస్టిక్ ద్వారా (పర్యావరణన్ని హానికరం చేసే ప్లాస్టిక్) పైరల సిస్టు ప్లాంట్ లో తయారు చేసే ఫీవాల్ ఫర్నేస్ ఆయిల్ తో సమానమైన ఫీవాల్ నీ ఉత్పత్తి చేయడం జరుగుతుందన్నారు. పెద్దపెద్ద కంపెనీలలో వాడకం ఇది జరుగుతుందని తెలిపారు. ఎక్కడైతే వేడితో కూడిన వస్తువులను తయారు చేస్తారో అక్కడ ఈ ఇంధనాన్ని వాడడం జరుగుతుందని అన్నారు. ఈ ఇంధనం లీటరుకు 65 రూపాయలు ఉంటుందని తెలిపారు. ప్రస్తుతానికి ట్రయల్ గా తయారుచేసిన ఫీవాల్ను టెస్టింగ్ చేయడం జరిగిందని తెలిపారు. హైడ్రో కార్బన్ గ్యాస్ ను ఉత్పత్తి చేయడం జరుగుతుందని అట్టి గ్యాస్ ను తిరిగి ఇంధనం తీరికై వాడడం జరుగుతుందన్నారు. అక్కడ ఉన్న మిషనరీలను తిరిగి పరిశీలించారు. మరియు యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత, ఏ ఈ మహేష్, మున్సిపల్ చైర్ పర్సన్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వేపూరి రాములు, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ కన్నా జగదీష్, బిఆర్ఎస్ నాయకులు సుదర్శన్ రెడ్డి, కథలప్ప (కార్తీక్), వినోద్, బుల్లెట్ రాజు, ప్రతాప్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వార్డులో మార్నింగ్ వాక్ ద్వార సమస్యల గుర్తింపు

నవ తెలంగాణ- కొత్తకోట

కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని 15వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేషి నీ విశ్వేశ్వర్ ఆదేశానుసారం మున్సిపల్ కమిషనర్ జే.శ్రీనివాస్,ఆ వార్డు కౌన్సిలర్ ఖాజా మైనోద్దిన్ మార్నింగ్ వాక్ ద్వారా ప్రస్తుత వేసవిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని ఆయా మున్సిపల్ సిబ్బందిని పిలిపించుకొని సమస్య పరిష్కారం కోసం కృషి చేశారు.వార్డులో గల జామే మసీదు ఏరియాలో గత మూడు రోజులుగా త్రాగునీటి సమస్య ఏర్పడిందని ఆ కాలనీ వాసులు తెలుపగా..వెంటనే త్రాగునీటి సిబ్బందిని రప్పించి సమస్య పరిష్కారం కోసం ఆదేశించారు. అదేవిధంగా వార్డు లోని ఎస్సీ కాలనీలో మిషన్ భగీరథ లీకేజీలను గుర్తించి వాటిని వెంటనే సరి చేయాలని వాటర్ సిబ్బందికి ఆదేశించారు. అదేవిధంగా కరెంటు లైట్లు ఈదురు గాలులకు ఎగిరిపోగా.. ఆస్థానంలో వెంటనే కొత్త లైట్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కరెంట్ సిబ్బందిని ఆదేశించి ఆ పనులకు శ్రీకారం చుట్టారు.డ్రైనేజీలను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని..సీసీ రోడ్లను ఊడ్చియాలని శానిటేషన్ ఇన్స్పెక్టర్ వెంకటయ్యకు ఆదేశించారు.అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీల..సీసీరోడ్ల స్థానంలో కొత్త రోడ్లు వేయించాలని వార్డుకు చెందిన కాలనీవాసులు కోరగా కమిషనర్ అందుకు సంబంధించిన వివరాలను డైరీలో నోట్ చేసుకున్నారు. అదేవిధంగా వార్డులో పందుల సమస్య నెలకొందని స్పెషల్ డ్రైవ్ ద్వారా పందులను తొలగించాలని కాలనీవాసులు డిమాండ్ చేయగా..కమిషనర్ సానుకూలంగా స్పందించారు.



సమస్యలను తెలుసుకుంటున్న కమిషనర్

నర్సుల సేవలు వెలకట్టలేనివి



నవతెలంగాణ వనపర్తి రూరల్

ప్రపంచం ఆరోగ్యంగా ఉండేందుకు నర్సులు 24 గంటలు శ్రమిస్తారని కోవిడ్ సమయంలో మహమ్మారిని ఓడించేందుకు వారు చేసిన సేవలు వెలకట్టలేనివని మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ అన్నారు. జిల్లా కేంద్రంలో ప్రపంచ నర్సు దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ హితం కోసం పనిచేస్తున్న నర్సులు రోగులకు వైద్య చికిత్స అందించే సమయంలో ఎంతో సహనంతో ఉంటారని తల్లిలా ప్రేమతో సేవలను అందిస్తున్నారని సమాజ హితం కోసం పనిచేస్తున్న నర్సుల కుటుంబాలకు కృతజ్ఞతలు తెలిపారు నర్సుల యొక్క కుటుంబాలకు మనం ఎంతో రుణపడి ఉన్నామని వారి సేవలకు యావత్ ప్రపంచం ముగ్ధులయ్యారని వారిని కొనియాడారు ఒక రోగి త్వరగా కోలుకునేందుకు నర్సుల యొక్క పాత్ర చాలా గొప్పదని ఆయన కొనియాడారు

పెబ్బేరు : అంతర్జాతీయ నర్సుల దినోత్సవం పురస్కరించుకొని పెబ్బేరు మున్సిపాలిటీ రెండో కౌన్సిలర్ మరియు సామాజిక కార్యకర్త మంద అక్కమ్మ ఆధ్వర్యంలో నర్సులను సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి విచ్చేసి పెబ్బేరు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పనిచేస్తున్న నర్సులు వెంకటమ్మ,శారద, లావణ్య, నారాయణమ్మ,ను సన్మానించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి వాసంతి మాట్లాడుతూ మానవుని జన్మలో నర్సుల పాత్ర చాలా గొప్పది అని వారి సేవలు ను కొనియాడారు. మంద అక్కమ్మ మాట్లాడుతూ ప్రతీ వ్యక్తి ఆరోగ్య విషయం లో నర్సులు చాలా కీలకంగా పనిచేస్తారు. అని వారి సేవలను కీర్తించారు.

కలెక్టర్ కార్యాలయాన్ని కలెక్టర్ పరిశీలన

నవతెలంగాణ - ధరూర్

నూతనంగా నిర్మించిన ఐడిఓసి భవన సముదాయం,కలెక్టర్ క్యాంప్ కార్యాలయాల ప్రారంభం త్వరలో జరుగుతున్నందున అధికారులు ముందస్తు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు.శుక్రవారం నూతనంగా నిర్మించినసమీకృత కలెక్టర్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అన్ని విభాగాలలో ఏర్పాట్లు, ఫర్నిచర్ ఇతర సదుపాయాల ఏర్పాటుల గురించి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ హాలు నందు అధికారులతో మాట్లాడుతూ అందరూ అధికారులు ఏ సమయంలో అయిన ఐడిఓసి భవన సముదాయాన్ని ప్రారంభించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఒక్కో ప్రభుత్వ శాఖ ద్వారా పనులు అన్ని పూర్తి చేయాలన్నారు.మళ్లీ ప్రారంభించే తేదీని ప్రకటించనున్నట్లు తెలిపారు. హార్టికల్చర్ శాఖ ద్వారా భవనం బయట, లోపల మొక్కలు గ్రీనరీ, డయాస్పై ఏర్పాట్లు చేయాలన్నారు. రహదారులు భవనాల శాఖ రెడ్, గ్రీన్ కార్పెట్ హెలిప్యాడ్ ఏర్పాట్లు ఇతర వసతులు కల్పించాలన్నారు.ఈడీఎస్‌సి అభివృద్ధి శాఖ హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మత గురువుల ఆధ్వర్యంలో సర్వమానవ సౌభ్రాతృత్వం ఆశీస్సులు కార్యక్రమం ఏర్పాట్లు చేయాలన్నారు. మున్సిపాలిటీ వారు శానిటేషన్ ఏర్పాట్లు చేయాలన్నారు. ఏడి చేనేత శాఖ విఐపి లకు శాలువాలు ఇతర ఏర్పాట్లు చేయాలన్నారు. ఆర్డీవో, తాసిల్దారు ప్రోటోకాల్ ప్రకారంగా ఆహ్వానితుల పేర్లు, ఇన్విటేషన్ ఏర్పాటు చూడాలన్నారు. ఆహ్వానితులను సన్నాయి మేళంతో ఆహ్వానించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గ్రూప్ ఫోటోకు సంబంధించిముందు రోజే ట్రయల్ ఏర్పాటు చూడాలన్నారు. జిల్లాలో జరిగిన అభివృద్ధి పనులు ప్రాజెక్టు ఇతర పనులపై ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలన్నారు. అధికారులందరుప్రణాళిక ప్రకారం అన్ని ఏర్పాట్ల చేయాలనీ ఆదేశించారు.ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహన్ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు

వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

నవతెలంగాణ- ధరూర్

వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వీఆర్ఏ సంఘం నాయకులు తెలిపారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ధర్నా చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ సహాయకులు రాష్ట్రవ్యాప్తముగా 23,000 మంది రెవెన్యూ వ్యవస్థలో క్రింది స్థాయి ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవడము ప్రభుత్వ ఆస్తులను కాపాడటం భూముల సర్వేలు జనన మరణాలు విద్యార్థులకు కుల ఆదాయ నివాసం ధ్రువ పత్రములు తదితర పనులు చేయిస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధులుగా ఉంటూ పలు రకాల సేవలు చేయుచున్నా వీఆర్ఏలు వీఆర్ఏ లలో అత్యధికులు సామాజికంగా ఆర్థికంగా వెనకబడిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు చెందిన వారే తెలంగాణ ప్రభుత్వము ఏర్పడిన నాటినుండి అనేక సంక్షేమ పథకాలు సర్వేలు చేయిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వము మాకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వము విఫలమైందని తెలిపారు. అనేకమార్లు ప్రభుత్వ అధికారులకు మంత్రులకు వినతి పత్రాలు ఇచ్చిన తాసిల్దార్ ఆర్డీవో కలెక్టర్ సిసిఎల్ఏ ఆఫీసుల దగ్గర నిరసనలు తెలిపిన ప్రభుత్వం నిమ్మకునిరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. ఆనాటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గౌరవ సోమేశ్ కుమార్ గారు హామీ ఇచ్చి సమ్మె విరమింప చేశారు సమ్మె విరమించి ఈరోజుకు 7 నెలలు అవుతుందన్నారు. సమ్మె కాలంలో కేటీఆర్ వీఆర్ఏ జేఏసీ నాయకులతో నాలుగు దఫాలుగా చర్చలు జరిపారు నన్ను నమ్మండి నాపై భరోసా ఉంచండి సమ్మె విరమించండి మీ సమస్యలు న్యాయమైనవి క్యాబినెట్ సమావేశం పెట్టి చర్చించి పరిష్కరిస్తాని చేప్పాని గుర్తుచేశారు. ఈనాటికైనా జీవోలు ఇచ్చి అమలు చేయాలని మీ ద్వారా ప్రభుత్వానికి సంబంధిత పై అధికారులకు పంపవలసిందిగా కోరారు.

18న హైద్రాబాద్‌లో జర్నలిస్టుల మహాధర్నా

నవతెలంగాణ- ధరూర్

18 న హైద్రాబాద్ లో ఇండ్ల స్థలాల కోసం జర్నలిస్టుల మహాధర్నాను విజయవంతం చేయాలని జర్నలిస్టుల సంఘాల నాయకులు తెలిపారు. జిల్లా కేంద్రంలో శనివారం రాష్ట్ర ఆఫీస్ బేరర్ల ఆన్లైన్ సమావేశం నిర్వహించాం. అనంతరం వారు మాట్లాడుతూ ఇండ్ల స్థలాల కోసం జర్నలిస్టుల మహాధర్నా ను ఈనెల 15 న నిర్వహించాలని తీర్మానించిన సంగతి తెలిసిందే. అయితే మనకు పోలీస్ పర్మిషన్ ఆలస్యం కావడం , ఏర్పాట్ల కోసం ఆర్థిక ఇబ్బందులు వచ్చిన నేపథ్యంలో శనివారం రాష్ట్ర ఆఫీస్ బేరర్ల ఆన్లైన్ సమావేశం నిర్వహించాం.మొత్తం 27 మందికి కాను 17 మంది హాజరయ్యారు . యాక్టింగ్ ప్రెసిడెంట్ రాంచందర్ అనారోగ్యం తో ఆన్లైన్ లోకే రాలేదు . నర్సింగ్ రావు ఆంతే . నవీన్ , రాధిక పర్మిషన్ తీసుకున్నారు . విజయకుమార్ రాలేనని గ్రూపులో సమాచారం పెట్టారు .అనందం గారి విషయం తెలియదు . ఆన్లైన్ మీటింగ్ సమాచారం అందరికీ ముందస్తుగానే ఇచ్చామన్నారు. .లింక్ కూడా పంపాం . ఆన్లైన్ మీటింగ్ లో వచ్చిన అభిప్రాయాల ప్రకారం ఈనెల 18 (గురువారం)న హైద్రాబాద్ లోని ఇందిర పార్క్ వద్ద జర్నలిస్టుల " మహాధర్నా " నిర్వహించాలని నిర్ణయించిందన్నారు. అలాగే హైద్రాబాద్ తోపాటు మేడ్చల్ -మల్కాజగిరి , రంగారెడ్డి , వికారాబాద్ , యాదాద్రి - భువనగిరి , సూర్యాపేట , నల్లగొండ ,వరంగల్ , మహబూబ్నగర్ జిల్లాల నుంచి జర్నలిస్టులను ఎక్కువగా సమీకరించాలని కోరింది.ఇకపోతే హైదరాబాద్ , పెద్దపల్లి , బద్రాద్రి -కొత్తగూడెం జిల్లాల నుంచి మహాదర్నాకు సహకరిస్తామని చెప్పారు. వారికి దన్యవాదాలు . మిగతా జిల్లాలు కూడా ఆర్థికంగా తోడ్పాటును అందించాలని కొరారు. ఈ సమావేశానికి ఆఫీస్ బేరర్ వెంకటేశ్ అధ్యక్షత వహించాగా మిగతా ఆఫీస్ బేరర్లు పాల్గొన్నారు .

నెట్టెంపాడు లిఫ్ట్ ఫేస్ 2లో ఎంసీబి పేలి ఇద్దరికి గాయాలు..

నవతెలంగాణ- ధరూర్



ధరూరు మండలం నెట్టెంపాడు లిఫ్ట్ ఫేస్ 2 లో ఇద్దరు వర్కర్లు పని చేస్తూ ఎంసీబి మార్చడానికి వెళ్లగా అక్కడ అనుకోకుండగా ఎంసీబీ పేలి ఇద్దరికి మొఖం కాలిపోయింది. ఆ ఇద్దరిని గద్వాల ప్రభుత్వ ఏరియా హాస్పెటల్ కు తరలించి చికిత్స చేయిస్తున్నారు. అయితే కళ్ళలో మంట ఎక్కువగా ఉందని వారు చెప్పగా డాక్టర్ పరిశీలించి ఇప్పుడే ఎటువంటి విషయం చెప్పలేమని పరిశీలనలో ఉంచామని రెండు మూడు రోజుల్లో చెప్పగలమని చెప్పారు. ఈ విషయం పై కుటుంబ సభ్యులు మెరుగైన చికిస్తకై కర్నూలు కు తీసుకెళ్లడం జరిగింది. అక్కడ తోటి వర్కర్లను ఎలా జరిగిందని ఆరా తీయగా వారు అస్సలు ఎలక్ట్రీషనన్స్ కాదు స్వీపర్స్ అని తెలిసింది. కాంట్రాక్టర్ ఇలా ప్రతీ రోజు వర్కర్సును వేధిస్తూ అన్ని పనులు చేయించుకుంటారని ఆరోపించారు.ఈ విషయమై అక్కడి సైట్ ఇంజనీరును ప్రశ్నించగా వాళ్లకు అన్ని వసతులు కల్పించామని ఏదైనా కంపెనీ కాంట్రాక్టర్ భరిస్తారని చెప్పడం జరిగింది. వర్కర్ల కుటుంబసభ్యులు మాట్లాడుతూ అక్కడ పనిచేస్తున్న ఏ వర్కర్లకు ఎటువంటి మౌలిక సదుపాయాలు కలిపించలేదని సేఫ్ కిట్లు లేక ఇటువంటి ప్రమాదాలకు గురవుతున్నారని మళ్ళీ ఇటువంటి వి పునరావృతం కాకుండా చూడాలని తెలెపడంలేదన్నారు.

కాల్వలో పడి మహిళ మృతి

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

అక్రమ సంబంధం ఉందని భార్యను చిత్రహింసలు చేసి కొట్టగా మనస్థాపం చెందిన భార్య పాలమూరు రంగారెడ్డి కాలువలో పడి చనిపోయిన సంఘటన పెద్ద కొత్తపల్లి మండలం తీర్నాంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పెద్దకొత్తపల్లి మండల పరిధలోని తీర్నాంపల్లి గ్రామంలో పార్వతమ్మ మహేశ్వరం అలియాస్ మహేష్ అనే భార్యాభర్తలు కలిసి జీవిస్తున్నారని. కొంతకాలంగా పార్వతమ్మ వసంతం అనే వ్యక్తితో అక్రమ సంబంధం ఉందని అనుమానం కలిగిందని08-5-2023 రోజు పార్వతమ్మను వసంతం అనే వ్యక్తిని పట్టుకొని భర్త మహేశ్వరం అలియాస్ మహేష్ చిత్రహింసలకు గురిచేసి ,విపరీతంగా కొట్టాడు. పార్వతమ్మ మనస్థాపం చెంది అదే రోజు రాత్రి ఇంటి నుంచి ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయిందని ఎస్సై రాము తెలిపారు. శుక్రవారం ఉదయం 6 గంటల ప్రాంతంలో పాలమూరు- రంగారెడ్డి ప్రధాన కాలువలో పడి చనిపోయినట్లు కనిపించిందన్నారు. మృతురాలు తల్లి కాట్రాజు ఈశ్వరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాము తెలిపారు.

గుర్తుతెలియని శవం లభ్యం

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని చంద్ర కల్ గ్రామ శివారులో శుక్రవారం గుర్తుకు గుర్తు తెలియని వ్యక్తి శవం ఉన్నట్లు గ్రామస్తులు తెలపాలరని హెడ్ కానిస్టేబుల్ కురుమయ్య తెలిపారు. వివరాల్లోకి వెళ్తే ఈ గుర్తు తెలియని వ్యక్తి కి 25 సంవత్సరాల నుంచి 30 సంవత్సరాల మధ్య వయసు ఉంటుందని తిరుపురంగు పాయింటు గోధుమ రంగు టీ షర్టు వేసుకొని ఉన్నాడని ఆయన తెలిపారు. శవాన్ని గుర్తు పట్టిన వ్యక్తులు ఈ క్రింది ఫోన్ నెంబర్లకు చేయాలని ఆయన కోరారు. ఫోన్ నెంబర్లు పెద్దకొత్తపల్లి ఎస్సై8712657721 మరియు కొల్లాపూర్ సిఐ ఫోన్ నెంబర్ 8712657718 తెలియపరచాలని ఆయన కోరారు.

అజిలాపూర్‌లో బొడ్రాయి పున ప్రతిష్ట పూజ..

నవతెలంగాణ -వెల్దండ



వెల్దండ మండల పరిధిలోని అజిలాపూర్ గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ కాలే లక్ష్మమ్మ వెంకటేష్, ఎంపిటిసి లక్ష్మమ్మ మల్లేష్ , గ్రామస్తుల ఆధ్వర్యంలో బొడ్రాయి పున ప్రతిష్ట పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ నడికూడలిలో బొడ్రా ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. బొడ్రాయి వేడుకలు ఈనెల 26 నుండి ప్రారంభమవుతాయని వారు పేర్కొన్నారు. బొడ్రాయి వేడుకలు ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సీఎం క్రీడా సంబరాలు విజయవంతం చేయండి



ఆత్మకూర్ : సీఎం క్రీడా సంబరాలు విజయవంతం చేయాలని మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు కోరారు. ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సన్నాహక సమావేశం జరిగినది.ఇట్టి సమావేశం ఆయన అధ్యక్షత వహించారు .సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామీణ క్రీడలలో వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడలను ఈనెల 16 నుండి 17 వరకు మండల స్థాయి క్రీడలను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి శివరంజని, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎమ్మార్వో సింధుజ ,ఎంఈఓ సింగ్, ఏఎస్ఐ బీచుపల్లి, ప్రజా ప్రతినిధులు,పీఈటీలు సంతోష, అశోక్ ,రమేష్, అంబేద్కర్ ,సీనియర్ క్రీడాకారులు ఖాదర్, తదితరులు పాల్గొన్నారు



బ్యాంకుల ఆర్థిక తోడ్పాటుతో ఉన్నత విద్య సదుపాయం పొందొచ్చు

- బ్యాంకు మేనేజర్ ఎం ఉదయ్ కుమార్



నవతెలంగాణ - తెలకపల్లి

బ్యాంకుల ఆర్థిక తోడ్పాటుతో విద్యార్థులు ఉన్నత విద్యా సదుపాయాలను పొందవచ్చునని బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ ఎం ఉదయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సీఎల్ఆర్ విద్య సంస్థలో కరస్పాండెంట్ వి రాజమహేందర్ రెడ్డి అధ్యక్షతన ఉచిత కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్‌లో వేసవి శిక్షణ పొందుతున్న విద్యార్థులకు బ్యాంకు సేవలపై, బ్యాంకు విధివిధానాలపై, పొదుపు, భీమ లాంటి విధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బ్యాంకులలో ఉద్యోగాలు పొందాలంటే విద్యార్థులు ఎలా చదవాలి, ఉద్యోగాల ప్రకటన, పోటీ పరీక్షల విధానం, ఎటువంటి శిక్షణలు తీసుకుంటే బ్యాంకులో ఉద్యోగాలు పొందొచ్చు అనే విధి విధానాలపై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి బ్యాంకులో అకౌంట్ ఓపెన్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థ కరస్పాండెంట్ వి రాజ మహేందర్ రెడ్డితోపాటు ప్రిన్సిపల్ మర్యాద ప్రకాశ్‌రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ పవన్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల మహాధర్నాను జయప్రదం చేయండి

నవ తెలంగాణ- అచ్చంపేట



జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ.. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 18 న హైద్రా బాద్‌లోని ఇందిర పార్క్ వద్ద జర్నలి స్టులు నిర్వహిస్తున్న మహాధర్నా జిల్లా నుంచి అధిక సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) అధ్యక్షుడు రామచంద్రం, జిల్లా కార్యదర్శి కాలూరి శ్రీను శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి, అచ్చంపేట, నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలలో వివిధ పత్రికలలో పనిచేస్తున్న జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మహాధర్నా ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని, సాయంత్రం 4 గంటలకు ముగిస్తుందని తెలిపారు.

కోరం లేక మండల సమావేశం వాయిదా

- ఎంపీపీ కొమ్ము మధు



నవతెలంగాణ- తెలకపల్లి

మండల కేంద్రంలోని మండల సమావేశపు హాలులో శుక్రవారం ఎంపీపీ కొమ్ము మధు అధ్యక్షతన నిర్వహించాల్సిన మండల సర్వసభ్య సమావేశం సమయానికి ఎంపీటీసీలు, సర్పంచులు రాకపోవడంతో కోరం సభ్యులు, సమావేశానికి హాజరు కాలేకపోవడంతో వాయిదా వేసినట్లు ఎంపీపీ కొమ్ము మధు తెలిపారు. తదుపరి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం తేదీని త్వరలోనే ప్రకటించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విజయనిర్మల జెడ్పీటీసీ సుమిత్ర, ఎంపీడీవో భాస్కర్, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వారంలో పెండింగ్ బిల్లులు మంజూరు



నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

పెండింగ్‌లో ఉన్న ఎన్ఆర్ఈజీఎస్ బిల్లులు వారంలోగా మంజూ రవుతాయని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి. మధుసూదన్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశపుగదిలో ఎంపీపీ రామావత్ శాంతబాయి అధ్యక్షతన మండల పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో చేదురుబావి తాండ సర్పంచ్ లాల్‌సింగ్ పంచాయతీ అభివృద్ధి పనులలో భాగం చేపట్టిన వివిధ పనులకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న బిల్లులపై లేవనెత్తిన చర్చకు ఎంపీడీవో మధుసూదన్‌గౌడ్ మే 11 వరకు పంచాయతీలకు సంబం ధించిన చెక్కులన్ని మంజూరైయ్యాయని, ఎన్ఆర్‌జీఎస్, నర్సరీలకు సంబంధించిన బిల్లుల చెక్కులు వారంలోగా మంజూరవుతాయని సమాధానమిచ్చారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బలుస అరుణ, వైస్ ఎంపీపీ చీమర్ల అమరావతి, నాయబ్ తాసిల్దార్ జెట్టిఅశోక్‌కుమార్, ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందన

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్



నల్లమల ఏజన్సీ ప్రాంతంలో విద్య నభ్యసించి ఇంటర్‌మీటియట్ మొదటి సంవత్సరం పరీక్షలలో రాష్ట్ర స్థాయిలో 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి మొదటి ర్యాంక్ సాధించిన శ్రీ హారికకు తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖా మంత్రి శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక అభినందలు తెలిపారు. అమ్రాబాద్ మండలం వటువర్లపల్లి గ్రామానికి చెందిన రంగినేని రవీందర్ నాగరాణి దంపతుల కూతురు శ్రీహరిక తన ప్రా థమిక విద్య పదోతరగతి వరకు అచ్చంపేట పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో చదివి హైదరాబాద్, రంగారెడ్డి, అల్మాస్‌గూడలోని సంకల్ప్ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవ త్సరం చదువుతూ రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించి నాగర్‌కర్నూల్ జిల్లాను విద్యలో ముందు నిలబెట్టిన శ్రీ హరికకు పలువురు అభినందనలు తెలియజేశారు.

నేడు ఉర్సు

నవతెలంగాణ కందనూలు

నాగర్ కర్నూల్ పట్టణంలోని నాగనూలు రోడ్డునగల సయ్యద్ సద్రుద్దీన్ షా ఖాద్రీ రహమతుల్లా అలే ఉర్సు ఉత్సవాలు శనివారం ప్రారంభం అవుతాయని దర్గా ముతవల్లి షేక్ ఫహీమొద్దిన్ చిస్తిఉల్ ఖాద్రీ తెలిపారు. శనివారం రాత్రి మహబుబ్ సుభాని వీధిలోని షేఖ్ నిరంజన్ నివాసం నుంచి గంధం బయలు దేరి దర్గా వద్దకు చేరుకుంటుంది. అనంతరం దర్గా వద్ద ఖవ్వాలి ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు, అన్న, ప్రసాద వితరణ ఉంటుందన్నారు. 13 నుంచి 15 వరకు దర్గా వద్ద ధార్మిక, ఆధ్యాత్మిక, అన్నదానం నిర్వహిస్తామని తెలిపారు. భక్తులు పెద్ద సఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.



పనులు సకాలంలో పూర్తిచేయాలి

- డీఈవో గోవిందరాజులు

నవతెలంగాణ -తాదూర్



మనఊరు- మనబడి పనులను సకాలంలో పూర్తి చేయాలని డీఈవో డాక్టర్ గోవిందరాజులు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని మేడిపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చేప డుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మరుగుదొడ్ల కాంపౌండ్‌వాల్ నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జూన్ మాసంలో పాఠశాలలు తిరిగి పున: ప్రారంభం కా నున్న నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పనులు త్వరగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వీవోఏల సమ్మె



తెలకపల్లిలో..



పెద్దకొత్తపల్లిలో..

నవతెలంగాణ - తెలకపల్లి

వీవోఏల సమస్యలను వెంటనే పరిష్కరించి వారికి కనీస వేతనం నెలకు రూ. 26వేలరూపాయలు చెల్లించాలని కోరుతూ చేపట్టిన సమ్మె దీక్షలు శుక్రవారం 26వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 18 సంవత్సరాల నుంచి మహిళా సంఘాలకు వీవోఏలు ఆర్థికంగా, సామజి కంగా సేవలు అందిస్తున్నామని అయినా కనీస వేతనం కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి వీవోఏల న్యాయ బద్ధమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీవోఏల మండల అధ్యక్షరాలు నాగలక్ష్మి, కార్యదర్శి సుధ, కో-శాధికారి మ ల్లేష్, ఖాజాజీ, నీలమ్మ, పరహాతు బేగం, గిరిజ, రామకృష్ణ పాల్గొన్నారు.

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలో వీవోఏలు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 26వ రోజుకు చేరింది. మండల పరిధిలోని తీర్నాంపల్లి గ్రామానికి చెందిన పార్వతమ్మ అనే వీవోఏ మృతి చెందగా సమ్మెలో ఉన్న వీవోఏలు పార్వతమ్మ మృతి పట్ల ఐదు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు వెంకటయ్య మాట్లాడుతూ.. తమ సమస్యలు పరిష్కరించే వరకు నిరవధిక సమ్మెను విరమించేది లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ నాయక్, సావిత్రమ్మ మహేశ్వరి, రజని, సురేఖ, కురుమయ్య, రాజు, రమేష్, జగన్, కాశన్న, నజియా, పార్వతమ్మ, తిరుపతమ్మ, శివ, శివలీల, ప్రవీణ్, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి రూ.70 లక్షలు మంజూరు

- పనులకు భూమి పూజ చేసిన ఎంపీపీ కొమ్ము మధు
- ఎస్ఎంసీ చైర్మన్ గుగ్గిళ్ల ప్రకాష్

నవతెలంగాణ - తెలకపల్లి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి పనులకు ప్రభుత్వం నుంచి 70 లక్షల రూపాయలు మంజూరైనట్లు ఎస్ఎంసీ చైర్మన్ గుగ్గిళ్ల ప్రకాష్ శుక్రవారం తెలిపారు. మండల కేంద్రానికి చేరుకున్న ఎంపీపీ కొమ్ము మధుతో అదనపు గదులకు మంజూరైన రూ. 40 లక్షల రూపాయలతో చేపట్టనున్న మూడు తరగతి గదుల ఏర్పాటుకు ఎంపీపీ కొమ్ము మధు చేత భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అదేవిధంగా 15 లక్షల రూపాయలతో డైనింగ్ హాల్ ఏర్పాటు, మరో 15 లక్షల రూపాయలతో మౌలిక వసతులు మరమ్మతులు చేయనున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలకు 70 లక్షలు మంజూరు చేసినందుకు పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ జి ప్రకాష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొమ్ము మధుతోపాటు, మండల విద్యాధికారి ఎస్ చంద్రుడు



నాయక్, వైస్ ఎంపీపీ విజయనిర్మల, ఎంపీటీసీ విజయలక్ష్మి, ఉప సర్పంచ్ కృష్ణ, వార్డు సభ్యులు సాయిరాం, ఏఈ మల్లారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

నవ తెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని శంకర్ కొండ తండాకు చెందిన మహిపాల్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మహిపాల్ బీఆర్ఎస్‌లో క్రియాశీలకంగా వ్యవహరించి మహిపాల్ బీఆర్ఎస్ సభ్యత్వం తీసుకున్నారు. మరణించిన మహిపాల్ కుటుంబానికి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మహిపాల్ భార్య సోనీకి శుక్రవారం రూ. 2 లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పేదలకోసం వివిధ సంక్షేమ పథకాల అమలు చేస్తున్నారని అన్నారు. ఆరోగ్య పరిస్థితి బాగోలేని వారికి సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తల కోసం ప్రమాద బీమా పాలసీ ద్వారా ఆర్థికంగా ఆదుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, బీఆర్ఎస్ మండల కార్యదర్శి ఎండీ అలీ, సర్పంచ్‌లు అంజయ్య, మైసయ్య, కుమార్, మాజీ సర్పంచ్ రాములు, నాయకులు ఆంజనేయులు, వెంకటయ్య, బాబా, మల్లేష్, గజిని శీను తదితరులు పాల్గొన్నారు.



వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోనిసక్కలపల్లిలో శుక్రవారం లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీ శ్వరరావు, ఎంపీపీ సూర్యప్రతాప్ గౌడ్, జెడ్పీటీసీ మేకల గౌరమ్మచంద్రయ్య యాదవ్ పాల్గొన్నారు. ఆలయ నిర్వహకులు, గ్రామస్తులు వారికి స్వాగతం పలుకుతూ ఆహ్వానించారు. వీరికి అర్చకులు లక్ష్మీ చెన్నకేశవర స్వామి తీర్థ ప్రసాదాలను అం దజేశారు. అదేవిధంగా లక్ష్మీ చెన్నకేశవుల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. భక్తులు వేలాదిగా పాల్గొని భక్తిశ్రద్ధలతో తిలకించారు. అనంతరం వీరి ని ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు. అనంతరం గ్రామ స్తుల కు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాధిక సుగుణరెడ్డి, గంట్రావుపల్లి సర్పంచ్ చిన్నయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ బాలస్వామి, ఉపసర్పంచులు మల్లేష్, శివతేజ, ఆలయ నిర్వాహకులు బండి కాశన, డాక్టర్ బండి పర్వతాలు, బండి శివ శంకర్, దారపుల్లయ్య ధార మల్లేష్, చిన్న కృష్ణయ్య, నాయకులు రవీందర్ రెడ్డి, సుగుణాకర్ రెడ్డి, పూల నరేందర్ రెడ్డి, సూర్య చంద్రరెడ్డి, ఎం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సేవలకు అవార్డుల అందజేత

మహబూబ్‌నగర్: మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి ఎడ్ల కృష్ణయ్య ఆధ్వర్యంలో హైదరాబాదులో శుక్రవారం బాబు జగ్జీవన్‌రావు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఉత్సవాల కమిటీ వర్కింగ్ చైర్మన్ జంగ శ్రీనివాసులు, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి చెన్నయ్య చేతులమీదుగా ఉమ్మడి జిల్లా వైస్ ప్రెసిడెంట్ బ్యాగారి శ్రీనివాసులు, సహాయ కార్యదర్శి గోకం చెన్నయ్య డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దళిత రత్న అవార్డులు అందుకున్నారు. వీరు అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా గత 15 సంవత్సరాల నుంచి పనిచేస్తున్నందున వారి సేవలను గుర్తించి అవార్డులు అందజేశారు. ఈ అవార్డుల ప్రదానం చేసిన జంగ శ్రీనివాసులు, జి చెన్నయ్యకు మాల మహానాడు ఉమ్మడి జిల్లా కమిటీ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నె శ్రీధర్‌రావు, బలవంతరావు, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కానుగడ్డ యాదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ డబ్బా రాములు తదితరులు పాల్గొన్నారు.



వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ- కోడేరు

మండలం మండలంలోని కొండ్రావుపల్లిలో విషాదం చోటుచేసు కుంది. వివరాల్లోకి వెళితే కొండ్రావుపల్లి గ్రామా నికి చెందిన శివకుమార్ (24) అనే యువకుడు ఉద్యోగం రాదేమో అని ఆందోళనతో ఇంట్లో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. తనకు ఏ ఉద్యోగం రావట్లేదని మళ్లీ నోటిఫికేషన్ ఎప్పుడు పడుతుందో తెలియదని తనకు అంత వరకు ఆగే ఓపిక లేదని సూసైడ్ లెటర్ రాసి శివకుమార్ బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఇటీవల శివకుమార్ కానిస్టేబుల్ పరీక్షలు రాశాడు. కీ పేపర్ చూసుకుంటే ఉద్యోగానికి సరిపడా మార్కులు రాకపోవడంతో ఉద్యోగం సాధించే అవకాశం లేదని చెప్పాడని గ్రామస్తులు అంటున్నారు. శివకుమార్ మృతితో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.

నర్సులకు ఘన సన్మానం

నవ తెలంగాణ- కందనూలు

అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని వైద్యవిధాన పరిషత్ ఆస్పత్రిలో పనిచేస్తున్న నర్సులను వాసవీ క్లబ్ అధ్యక్షుడు చిగుళ్లపల్లి జ్యోతిరమణ కుమార్ శాలువాతో సన్మానించారు. ఈ అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని మే 12న ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏట నిర్వహించడం జరుగుతుందన్నారు. వైద్యరంగంలో కీలకమైన నర్సు వృత్తికి గౌరవాన్ని, హుం దాతనాన్ని తీసుకొచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ పుట్టినరోజు సందర్భంగా ఈ అంత ర్జాతీయ నర్సుల దినోత్సవంగా జరుపుకుంటారన్నారు. మనిషి చివరి రోజుల్లో ఎన్నో రకాల ఇబ్బందుల్లో సేవ చేసేటటువంటి గొప్ప గుణం కలిగిన వారు నర్సులని ఎటువంటి వారిని సన్మానించడం గౌరవించడం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యతని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ కార్యదర్శి కంచర్ల సంపూర్ణ శ్యాం సుందర్, రాంచందర్, క్లాస్మేట్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.



అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

మండలంలోని ఏజన్సీ ప్రాంతంలోని భూములు కోల్పోయిన రైతులు, భూనిర్వాసితులపై అధికారులు పెట్టిన అక్రమ కేసును వెంటనే ఉపసంహరించు కోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు, మండల కార్యదర్శి ఎస్. మల్లేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం మండల కార్యదర్శి ఎస్. మల్లేష్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి చేపట్టిన నిరసనకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2006 సంవత్సరం నుంచి ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు నిర్మాణంలో భాగాంగా టన్నెల్ నుంచి రిజర్వా యర్ వరకు ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన రైతులు తమ జీవనాధారమైన, సర్వ స్వమైన భూములను త్యాగం చేసి నిరాశ్రయులై నేటికి సుమారు 17 సంవత్స రాలైనా ప్రభుత్వం నుంచి భూములు ఇచ్చిన రైతులకు సరియైనా నష్టపరిహారం ఇవ్వకపోగా వారిపై తీవ్రమైన నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శించడం చాలా దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే క్రమంలో కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ ఎస్ఎల్‌బీసీ పర్యటనలో తమకు న్యాయం చేకూర్చాలని బాధతో నిరసన చేయగా సర్వస్వం కో ల్పోయి కుటుంబాలతో రోడ్డున పడ్డ గిరిజన రైతులపై కనికరం లేకుండా 8మంది గిరిజన రైతులపై నాన్‌బెయిలబుల్ కేసులు పెట్టి వారిని జైలుకు పంపే విధంగా అధికార యంత్రాంగం కుట్రలు పన్నడం చాలా దుర్మార్గమని, హేయమైన చర్యగా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వెంటనే భూనిర్వాసితుల చట్టం ప్రకారం వారికి ఇవ్వాల్సిన నష్టపరిహారం ఇచ్చి, ఆర్థిక శాఖ మంత్రి ప్రకటించిన ఆర్అండ్ఆర్ ప్యా కేజీ అమలు చేసి సంక్షేమ పథకాలు ఇవ్వాలని సీపీఎం తరపున డిమాండ్ చేస్తు న్నామన్నారు. అనంతరం తాసిల్దార్ కే. కృష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకురాలు నిర్మల, సీనియర్ నాయకులు చంద్రయ్య, రైతులు మల్లయ్య, లోక్యానాయక్, ఘాంస్య, రేడ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

- కలక్టర్ పి. ఉదయ్‌కుమార్



నవతెలంగాణ- కందనూలు

రాష్ట్ర గిరిజన సంక్షేమం, స్త్రీ శిశు సంక్షమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ మన్ననూర్ పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలక్టర్ పి. ఉదయ్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం ఉదయం టెలికాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు మంత్రి పర్యటన సన్నద్ధతపై దిశనిర్దేశం చేశారు. మే 15న మధ్యాహ్నం మంత్రి సత్యవతి రాథోడ్ మన్నానూర్ చేరుకొని 16న వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లు, లబ్దిదారులకు ఇవ్వాల్సిన యూనిట్లు అందుబాటులో ఉంచాల్సిందిగా ఆదేశించారు. లబ్దిదారులకు సమాచారం ఇచ్చి యూనిట్ల గ్రౌండింగ్ స్థలికి తీసుకురావాలని సూచించారు. సభాస్థలి, మైక్ సిస్టం, తాగునీరు తదితర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు.

ఎల్‌వోసీ అందజేత



నవ తెలంగాణ -కందనూలు

నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని నాగనూల్ గ్రామానికి చెందిన శ్రీనాథ్ గత కొన్ని రోజుల క్రితం హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఆ సమయంలో అతడి కడుపులో ఒక పైపు అలాగే ఉండిపోవడంతో అతను ఇటీవల మళ్లీ అనారోగ్యానికి గురయ్యారు. వారి కుటుంబ ఆర్థిక ఇబ్బందులతో మెరుగైన వైద్య చికిత్స చేయించుకోలేని పరిస్థితుల్లో ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో ఆపరేషన్ కోసం సీఎం సహాయనిధి నుంచి 1 లక్ష రూపాయల ఎల్‌వోసీ లెటర్ మంజూరు చేయించారు. మంజూరైన ఎల్‌వోసీ లెటర్‌ను బాధిత కుటుంబానికి శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

అమరవీరుల కుటుంబాలకు నెలకు పెన్షన్ రూ. 25వేలు

- యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అంజి యాదవ్

నవ తెలంగాణ -అచ్చంపేట



హైదరాబాద్ యూత్ డిక్లరేషన్‌లో భాగంగా కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మొట్టమొదటిగా అమరవీరుల కుటుంబాలకు నెలకు రూ. 25వేలు పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని ప్రియాంకగాంధీ ప్రకటించడం గొప్ప విషయ మని యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అంజి యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన నవతెలంగాణతో మాట్లాడారు.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన కుటుంబాలను గుర్తించి వారికి తెలంగాణ ఉద్యమ కారులుగా జూ న్ 2న గుర్తింపు కార్డులు ఇవ్వడం జరుగుతుందని, ఈ విధంగా తెలంగాణ రా ష్ట్ర సాధనలో ఉద్యమించిన వారిపై కేసులు తొలగిస్తామని యువ సంఘర్షణ సభలో ప్రకటించందని గుర్తు చేశారు. నిరుద్యోగ నిర్మూల కోసం విద్యాఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు యూత్ కమిషన్ ఏర్పాటు చేసి వడ్డీ లేకుం డా 10 లక్షల రుణం ఇవ్వడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన ఏడాదిలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యో గాలు నియామ కాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బ్యాక్ లాక్ పోస్టులు భర్తీ చేస్తా మని ప్రకటిం చడం గొప్ప విషయం అన్నారు. ఉద్యోగాలను భర్తీ చేసే టీఎస్పీఎస్‌ని ప్రత్యేక చట్టంతో ప్రక్షాళన చేసి న్యాయపదంగా నియామకాలు చేస్తామని తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవ తెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన షాంపూరి శ్రీనివాసులు ఆటో డ్రైవర్ గా పనిచేస్తూ శుక్రవారం అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందాడు. మృతి చెందిన ఆటో డ్రైవర్ శ్రీనివాసులు కుటుంబానికి ఐక్యత ఫౌండేషన్ అండగానిలుస్తూ రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాసులు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. పరామర్శించిన వారిలో ఫౌండేషన్ సభ్యులు కొండల్ యాదవ్, జగన్, అల్లాజీ వెంకటేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

వీధికుక్కల దాడిలో బాలుడికి గాయాలు

కందనూలు: వీధి కుక్కల దాడిలో 11 ఏళ్ల బాలుడి పై దాడి చేసిన ఘటన జిల్లా కేంద్రంలోని ఎర్రగడ్డ కాలనీలో చోటుచేసుకుంది. ఇంటిముందు ఆడుకుంటున్న బాలుడిపై కుక్కలు ఒక్కసారిగా దాడి చేశాయి. కుక్కల దాడిలో బాలుడు తీవ్రగాయాలైయ్యాయి. గాయాల పాలైన బాలుడిని ఆస్పత్రికి తరలించి కుటుంబ సభ్యులు చికిత్స అందించారు. వీధి కుక్కల బారి నుంచి తమను కాపాడాలని కోరారు. స్థానిక మున్సిపల్ కమిషనర్‌ను నవతెలంగాణ వివరణ కోరగా త్వరలో నెల్లూరు నుంచి ప్రత్యేక బృందాన్ని రప్పించి కుక్కల బెడద లేకుండా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

వివాహ వేడుకల్లో.. ఎంపీపీ

నవ తెలంగాణ -పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం జరిగిన పలు వివాహ వేడుకలలో ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. మండల పరిధిలోని గంట్రావుపల్లి గ్రామానికి చెందిన బోల్గం కన్నయ్య మనవడు రాముడు మౌనికల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూ వరులను అక్షింతలు వేసి ఆశీర్వధించారు. అనంతరం కేతపల్లి కొటేష్ కుమా ర్తె పావని నాగరాజు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అదే గ్రామానికి పగిడాల వెంకటస్వామి ఆహ్వానం మేరకు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధువును ఆయన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గంట్రావుపల్లి సర్పంచ్ పగడాల చిన్నయ్య, సాతపుర్ శివ, బోల్గం శ్రీనివాసులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ఉదారత చాటుకున్న ఎమ్మెల్యే



గట్టు : మాచర్ల గట్టు మార్గమధ్యలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఈ ఘటనలో చిన్నపాపకు, వృద్ధురాలికి గాయాలయ్యాయి.ఆ సమయంలో అటుగా వివిధ శుభకార్యాలకు వెళ్తున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి గమనించి వెంటనే దగ్గర్లోని గట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వారిని తన సొంత వాహనం తరలించి ప్రథమ చికిత్స చేయించారు. ఈ సందర్భంగా మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబసభ్యులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వీఆర్‌ఏల ధర్నా..



ఉండవల్లి : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామ రెవెన్యూ సహాయకులు మానవపాడు మండల తాహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 2020 సంవత్సరంలో రెవెన్యూ చట్టం చేస్తున్న సందర్భంగా వీఆర్వో వ్యవస్థను రద్దుచేసి వీఆర్‌ఏలకు పే స్కేల్, పదోన్నతులు, వారసులకు ఉద్యోగాలు ఇస్తామని అసెంబ్లీ సాక్షిగా గౌరవ ముఖ్యమంత్రి హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు గడిచిన నేటికీ అమలుకు నోచుకో వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ధర్నా చేస్తున్నట్లు పేర్కొన్నారు.అనంతరం వివిద డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తాహసీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏ జేఏసీ కన్వీనర్ కురువ గోవిందు, మద్దిలేటి, రమేష్ నాయుడు పాల్గొన్నారు.

405 మందికి కంటి పరీక్షలు



గట్టు : మండలంలోని తప్పెట్ల మొర్సు, బల్గేర , వాయిలకుంట తండాలలో శుక్రవారం నిర్వహించిన' కంటి వెలుగు'లో 405 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 19 మందికి రీడింగ్ అద్దాలు, 24 మందికి ఆర్డర్ గ్లాసుల కోసం ఆర్డర్ చేశారు. కార్యక్రమంలో తప్పెట్ల మొర్సులో డాక్టర్ తిమ్మప్ప, ఏఎన్ఎం రేష్మ, ఆశా కార్యకర్తలు, బలగేరాలలో సాయి చరణ్, స్వర్ణలత, సూపర్ వైజర్, ఏఎన్ఎం కేజియ, వాయిల కుంటతండాలో డాక్టర్ నర్మదా, బాలమ్మ, సూపర్‌వైజర్, ఏఎన్ఎం భారతి, రావెల ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయం

ఉండవల్లి : విద్యుత్ లైన్లకు చెట్లు తాకడంతో విద్యుత్ అంతరాయం కలిగిందని విద్యుత్ ఉప సంచాలకులు సయ్యద్ చిన్న మక్బూల్ తెలిపారు. చౌరస్తా సబ్‌స్టేషన్ పరిధిలోని 33 కేవీ శాంతినగర్ 1 శాంతినగర్ టు అల్లంపూర్ ఫీడర్‌లో అలాగే 132/ 33 కేవీలో గద్వాల్ సబ్ స్టేషన్ పరిధిలోని 33కేవీ ఆయిల్ సీడ్ ఫీడర్‌లోని అన్ని 33 కేవీ లైన్లకు చెట్లు తగిలాయన్నారు. శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడిందని, ఈ సమస్య రేపు ఉదయం వరకు ఉండొచ్చు అని తెలిపారు. దీంతో చౌరస్తాలోని అన్ని గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. రైతులు, రైతు సంఘాల నాయకులు, ప్రతినిధులు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

యువత క్రీడల్లో రాణించాలి

– మండల అభివృద్ధి అధికారి రమణారావు



ఉండవల్లి : యువత క్రీడల్లో రాణించాలని మండల అభివృద్ధి అధికారి రమణారావు అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు సీఎం కప్పు 2023 క్రీడలు మండల స్థాయిలో 16న నిర్వహించేందుకు ఈ సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. క్రీడల్లో మండల చైర్మన్గా కోట్ల అశోక్ రెడ్డి , ఎంపీపీ కన్వీనర్‌గా , తాహసీల్దార్, ఎస్సై , మండల విద్యాశాఖ అధికారులు, పీటీలు మెంబర్లుగా ఉంటారని పేర్కొ న్నారు. పంచాయతీ కార్యదర్శులు పాల్గొంటున్నారని తెలిపారు.14 వరకు పేర్ల నమో దు చేసుకునేందుకు ఆధార్ కార్డు తీసుకురావాలని కోరారు. వాలీ బాల్ కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్‌లో తదితర క్రీడాపోటీలు నిర్వహి స్తు న్నట్లు తెలిపారు. అసక్తిగల్గిన 35 సంవత్సరాల్లోపున్న వారు పాల్గొనాలని కోరారు.

పథకాలను సద్వినియోగం చేసుకోండి



ధరూర్ : 18ఏళ్లు పూర్తిచేసుకున్న ప్రతి ఒక్కరూ బ్యాంక్‌ఖాతా తెరుచుకొని సామాజిక భద్రత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీజీవీబీ ధరూరు బ్రాంచ్ మేనేజర్ విశాల సూచించారు.శుక్రవారం నాబార్డ్ సౌజన్యంతో జన సురక్ష అవగాహన సదస్సులో భాగంగా ఏపీజీవీబీ ధరూర్ బ్రాంచ్ వారి అధ్వర్యంలో మండలంలోని కొండాపురం గ్రామంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకులో జరిగే వివిధ రకాల సౌకర్యాలపై వివరించారు. సామాజిక భద్రత పథకాలైన ప్రధాన మంత్రి జీవన జ్యోతి, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ , ఎస్బీఐ జనరల్ ఇన్సూరెన్స్‌లు తదితర వాటిపై వివరించారు. కొండాపురం గ్రామానికి చెందిన పద్మమ్మ మృతి చెందడంతో స్వామికి పీఎంజేజేబీవై రెండులక్షలు క్లైమ్‌వచ్చినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన చెక్‌ని పద్మమ్మ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్స్ కిషోర్, హుస్సేన్, క్యాషియర్ హనుమంతు నాయుడు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందించిన కలెక్టర్

నారాయణపేట టౌన్ : పదో తరగతి ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. కలెక్టర్ కోయ శ్రీహర్ష బీఎండబ్ల్యూఓ గోవిందరాజన్, ప్రిన్సిపాల్ కాజా మహబూబ్ ఖాన్, పాఠశాల బృం దాన్ని ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించి శాలువాతో సన్మానించారు. 95శాతం ఉత్తీర్ణత సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేటుకు దీటుగా మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు దూసుకు పోతున్నారన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయిలో నిలిచేందుకు కృషిచేస్తున్న సెక్రటరీ షఫీఉల్లా, మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఖాజా మహబూబ్‌ఖాన్ ను అభినందించారు.



నర్సుల సేవలు అభినందనీయం

- కలెక్టర్ వల్లూరు క్రాంతి



ధరూర్ : రోగులను కంటికి రెప్పలా కాపాడే నర్సుల సేవలు అభినందనీయమని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శుక్రవారం ప్రపంచ నర్సుల దినోత్సవం సందర్భంగా గద్వాల పట్టణంలోని నర్సింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నర్సు ఉద్యోగం చేయడం అదృష్టమని అన్నారు. నర్సింగ్ డే సందర్భంగా నర్సింగ్ కోర్స్ నేర్చుకుంటున్న వారిని అభినందించారు. నర్సు వృత్తి పవిత్రమైందని అన్నారు. డాక్టర్లు సర్జరీ చేశాక పేషంటును జాగ్రత్తగా చూసుకునే నర్సుల సేవలు అమో ఘం అన్నారు. రోగులు, యాజమాన్యం నుంచి ఒత్తిళ్లు వచ్చినా అణుకువతో పనిచేసి గుర్తింపు తెచ్చుకో వాలన్నారు. నర్సింగ్ కళాశాలలో స్టడీ క్లాసెస్ అర్థం చేసు కుని ప్రాక్టికల్‌గా నేర్చుకోవాలన్నారు. నర్సింగ్‌లో మెలకు వలు నేర్చుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచి ంచారు. అంతకుముందు ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హృషాలిని, డాక్టర్ శశికళ, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కమల, ఇందిర కళాశాల సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు.

నర్సులకు సన్మానం..

నర్వ : అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ నర్సింగ్ హోం సభ్యులు బాబు మియా ఆధ్వర్యంలో శుక్రవారం నర్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న నర్సులను ఘనంగా సన్మానించారు. వైద్యరంగంలో కీలకమైన నర్సు వృత్తికి గౌరవాన్ని, హుందాతనాన్ని తీసుకొచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ పుట్టినరోజు సందర్భంగా అంతర్జాతీయ నర్సుల దినోత్స వంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్ర మంలో వైద్యాధికారి కేశవ్, డాక్టర్ వెంకటేష్, స్టాఫ్ నర్సులు బాలేశ్వరి, శ్రీలత, నర్సమ్మ, సూపర్వైజర్ వెంకట్ నర్సమ్మ సిబ్బంది సురేష్, వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

ఈథనాల్ కెమికల్ ఫ్యాక్టరీలను రద్దు చేయాలి

- పాలమూరు అధ్యయన వేదిక
  నారాయణపేట జిల్లా కన్వీనర్ ఎం. వెంకట్రాములు
- కరపత్రాలు విడుదల
- మే 15న మక్తల్‌లో ధర్నా

మరికల్ : చిత్తనూర్, హిందూపూర్‌లో ఏర్పాటు చేస్తున్న ఈథనాల్ కెమికల్ ఫ్యాక్టరీని రద్దు చేయాలని శుక్రవారం కరపత్రాలు విడుదల చేశారు. మండల పరిధిలోని చిత్తనూర్, హిందూపూర్ లలో, ఏర్పాటు చేస్తున్న, రెండు ఇథనాల్ కెమికల్ ఫ్యాక్టరీలను రద్దు చేయాలని మే 15 మక్తల్‌లో నిర్వహించనున్న ధర్నా కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను అధ్యయన వేదిక ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా పాలమూరు అధ్యయన వేదిక నారాయణపేట జిల్లా కన్వీనర్ ఎం. వెంకట్రాములు మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలోనే రెండు ఈథనాల్ కెమికల్ ఫ్యాక్టరీల పనులు కొనసాగుతున్నాయని అన్నారు. వాటితో ప్రధానంగా రామన్‌పాడు, జూరాల ప్రాజెక్టు, కృష్ణా నదులు కలుషితమయ్యే అవకాశం ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ పేరుతో అందిస్తున్న తాగునీళ్లన్నీ కలుషిత కావడంతో పాటు ప్రజలు రోగాలబారిన పడి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కెమికల్ ఫ్యాక్టరీల నుంచి వెలువడే వ్యర్థాలు భూమిలోకి ఇంకి భూగర్భ జలాలు కలుషితమవుతాయన్నారు. జీవ వైవిధ్యం దెబ్బతిని పర్యావరణం కలుషిత మవుతుందన్నారు. వెంటనే ఈథనాల్ కెమికల్ ఫ్యాక్టరీలను రద్దు చేయాలని మే 15 న మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో చిత్తనూర్ ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ ధర్నాలో ప్రజలు, రైతులు పెద్దఎత్తున హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.వెంకట్రాములు, పాలమూరు అధ్యయన వేదిక, నారాయణపేట జిల్లా కన్వీనర్ ఎం.సుదర్శన్, నారాయణపేట జిల్లా కో కన్వీనర్ జనార్ధన్ ,రిటైర్డ్ హెడ్ మాస్టర్ బండారి లక్ష్మయ్య, ఆల్ ఇండియా కన్వీనర్,కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి ఎస్.లక్ష్మయ్య, నారయణపేట జిల్లా కన్వీనర్ మురళి, పటేల్ , చిత్తనూర్ యువక మండలి, చిట్యాల శ్రీనివాస్, కన్మనూర్ ఉచ్చొల్ల మధు, ఎక్లాస్పూర్ రైతు మండలి తదితరులు పాల్గొన్నారు.



పెండింగ్ బిల్లులు చెల్లించాలి



నారాయణపేట టౌన్ : రెండు నెలలుగా పెండింగ్లో ఉన్న ఉపాధి బిల్లులు వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని సింగారం గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న ప్రదేశానికి చేరుకొని ఉపాధి కూలీలను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ఉపాధి కూలీలకు ఎండ నుండి తట్టుకోవడానికి టెంట్లు ఏర్పాటు చేయాలని, తాగునీటి వసతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉర్సు..



ధరూర్ : మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన దర్గాప్ ఉర్సు ఉత్సవాల్లో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం నడిగడ్డ హక్కుల పోరాట సమితి గ్రామ అధ్యక్షుడు అడవి ఆంజనేయులు ఇంట్లో ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, ధరూర్ నాయకులు కృష్ణ, మల్దకల్ వెంకటేష్,కృష్ణ, రంగస్వామి,బారస ఆంజనేయులు,చిన్న దరెప్ప నరసింహులు, జమ్మన్న, బురెడ్డిపల్లి వెంకటేష్,కుక్కల సవారన్న, లేవన్న, మసుధ తదితరులు పాల్గొన్నారు.

తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

- బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే. అరుణ

ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం బిరెల్లి, లత్తిపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ కొనుగోలు కేంద్రాలను బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే.అరుణ శుక్రవారం పరిశీలించారు.వరి కొనుగోలు కేంద్రా ల్లో రైతులు ఎదుర్కొంటున్నా సమస్యలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తడిసిన వరి ధాన్యం కొనుగోలు చేస్తామని పలు సందర్భల్లో మాట్లాడిన సీఎం, రాష్ట్ర మంత్రులు ఒక్కసారి క్షేత్రస్థాయిలో వచ్చి చూడాలన్నారు. తరుగు పేరుతో క్వింటాల్‌కు 6 కేజీలు కాజేస్తూ రైతులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. అకాల వర్షాల కారణంగా రైతులు ఇప్పటికే నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తరుగు, తుకుం పేరుతో మోసాలకు పాల్పడే వ్యక్తుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం కృష్ణ రెడ్డి, రామాంజనేయులు, రాజ శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తప్పిన పెను ప్రమాదం



ధరూర్ : ఆర్టీసీ బస్సును కారు ఢీకొన్న ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. గద్వాల్ ఆర్టీసీ డిపోకి చెందిన బస్సు కర్నూల్ నుంచి గద్వాల్ కు వస్తుండగా పూడూరు స్టేజ్ వద్ద బస్సును వెనుక నుంచి వస్తున్న కారు ఢీ కొట్టింది. దీంతో ఎవరికీ ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోలేదు.బస్సులోని ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు.

మొక్కుబడి చెల్లించుకున్న జెడ్పీ చైర్‌పర్సన్



ధరూర్ : గద్వాల పట్టణంలోని దౌదర్ పల్లి సమీపంలోని దౌల్‌సాబ్ దర్గాను జెడ్పీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య శుక్రవారం దర్శించుకొని మొక్కుబడి చెల్లించుకున్నారు. కార్యక్రమంలో హన్మంతురెడ్డి, ఇమ్మానేయిల్, రవి, కురువ పల్లయ్య, గణేష్, నరసింహ, అత్తు తదితరులు పాల్గొన్నారు.

సీబీఎస్ఈ ఫలితాల్లో మాంటిస్సోరి ప్రభంజనం





అలంపూర్ : అలంపూర్ పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాల విద్యార్థులు శుక్రవారం విడుదలైన పదో తరగతి సీబీఎస్ఈ ఫలితాలలో మొత్తం 268 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా వందశాతం ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థిని సాహితికి 500 మార్కులకు గాను 489 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచింది. సీబీఎస్ఈ మొదటి బ్యాచ్ లోనే అసాధారణ ఫలితాలు సాధించి సంచలనం సృష్టించారు. కొందరు విద్యార్థులు 500 మార్కులకు గాను ఎం. హర్షవర్ధన్ రెడ్డి 483 మార్కులు, కే. సిద్ధార్థ్ 482 మార్కులు, పీజీ సృజన్ 481 మార్కులు, జే. జయ ప్రకాష్ 480 మార్కులు, కె.ఆర్. హర్ష తేజ 478 మార్కులు, ఇ. శ్రీవర్షిని 477 మార్కులు, జూటూరు అనుసుల 477 మార్కులు, బి.గాయత్రి 476 మార్కులు, అల్లపురం హర్షిత్ 474 మార్కులు సాధించి పాఠశాల కీర్తిప్రతిష్టను పెంచారు. స్టేట్ సిలబస్ పదవ తరగతి ఫలితాల్లో కూడా 112 విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. నిపుణులైన ఉపాధ్యాయ బృంద, నిరంతర వ్యక్తిగత పర్యవేక్షణలో ప్రణాళిక బద్ధంగా విద్యాబోధన నిర్వహించడం ద్వారా మొదటి బ్యాచ్ లోనే అద్వి తీయ ఫలితాలు సాధించగలిగామని, రాబోయే సంవత్సరాలలో కూడా మరింత కృషితో ఉత్తమ ఫలితాలు సాధిస్తామని పాఠశాల ప్రిన్సిపల్ నాగలక్ష్మి, డైరెక్టర్ రవి ప్రకాష్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకొని తల్లిదండ్రులకు, పాఠశాలకు గుర్తింపు తీసుకు రావాలని సూచించారు.

సరస్వతీ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ఇటిక్యాల : సీబీఎస్ఈ 10వ తరగతి శుక్రవారం వెలువడ్డాయి. మండలంలోని ఎర్రవల్లి చౌరస్తాలోని సరస్వతి స్కూల్ విద్యార్థులు ఈ ఫలితాల్లో వదశాతం ఉత్తీర్ణత సాధించారు. పరీక్షకు హాజరైన 45 మంది విద్యార్థుల్లో 500 మార్కులకు గాను 39 మంది విద్యార్థులు 400లకు పైగా మార్కులు సాధించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మొట్టమొదటి సీబీఎస్ఈ పాఠశాలను ఏర్పాటు చేసిన ఎర్రవల్లి సరస్వతి స్కూల్లో విద్యార్థులు 90శాతం కన్నా ఎక్కువ శాతం రావాలని అన్నారు. విద్యతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థులను తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. అందుకు నిదర్శనమే శుక్రవారం విడుదలైన 10వ తరగతి సీబీఎస్ఈ ఫలితాలన్నారు. అక్షిత్ కుమార్ కు 500 మార్కులు గాను 482 మార్కులు (97 శాతం), విజ్ఞ 500 మార్కులు గాను 480 మార్కులు (96శాతం), అంజి 500 మార్కులు గాను 475 మార్కులు(95శాతం), సాహితి 500 మార్కులు గాను 474 మార్కులు సాధించినట్లు పేర్కొ న్నారు. విద్యార్థులు మంచి మార్కులు తెచ్చుకు నేందుకు కారకులైన ఉపాధ్యాయ సిబ్బంది, విద్యా ర్థుల తల్లిదండ్రులను అభినందించారు. అలాగే మార్కులు సాధించిన విద్యార్థులను అభిన ందించారు.



ఇటిక్యాలలో..

విద్యుదాఘాతంతో గేదె మృతి



ధన్వాడ : విద్యుదాఘాతంతో గేదె మృతి చెందిన ఘటన మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. కిష్టాపూర్ గ్రామానికి చెందిన రైతు శ్రీనివాస్‌కు సంబంధించిన గేదె విద్యుత్‌షాక్‌తో మృతి చెందడంతో దాదాపు రూ.75 వేల నష్టం వాటిల్లింది.ట్రాన్స్‌ఫార్మర్‌కు ఆనుకొని పల్లె ప్రకృతి వనం కూడా ఉండడంతో నిత్యం చిన్నారులు ఆటలు ఆడుకోవడనికి అక్కడికి చేరుకుంటుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో తెలియని పరిస్థితినెలకొంది. ఇప్పటికైన అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.